1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
మంగళవారం | డిసెంబర్ 26, 2023 | www.navatelangana.com

మతిస్థిమితం లేని వ్యక్తిని చేరదీసిన 'సహృదయ' యాకూబీ



నవతెలంగాణ-కాజీపేట
జాతీయసాంకేతిక విద్యాలయం నిట్ వరంగల్ ప్రాంతంలో ఒక మతిస్థిమితం లేని వ్యక్తి గత కొద్దిరోజులుగా తిరుగుతుండగా అట్టి విషయాన్ని తెలుసుకున్న ప్రశాంత్ నగర్ లోని స హృదయ అనాథ వృద్ధాశ్రమ నిర్వాహకులు యా కూబి చోటు సోమవారం అట్టి వ్యక్తి వద్దకు వెళ్లి పరిస్థితిని చూసి ఆశ్రమానికి తీసుకువెళ్లారు. వారు తెలిపిన వివరాల మేరకు నిట్ ప్రాంతం లో పశ్చిమ బెంగాల్ కు చెందిన మతిస్థిమితం లేని కాప్‌దిల్ అనే అనాథ వద్దుడు చలి, ఎండలో గత కొద్ది రోజులుగా తిరుగుతుండగా స్థానికులు తమకు సమాచారం ఇవ్వగా వెంటనే వ్యక్తి వద్దకు వెళ్ళి పరిస్థితిని చూసి ఆశ్రమనికి తరలించి అతనికి కటింగ్, స్నానం చేపించి, వైద్య పరీక్షలు నిర్వహించి ఆశ్రయం కల్పించడం జరిగిందన్నారు.

చంద్రయ్యపల్లిలో రోటరి క్లబ్ సహకారం



నవతెలంగాణ-గీసుగొండ
మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామాన్ని రోటరీ క్లబ్ వారు దత్తత తీసుకొని గ్రామంలో దేవాలయానికి మౌలిక సదుపాయాలు, గ్రంథాలయం, మహిళలకు కుట్టు మిషన్‌కేంద్రాన్ని అదేవిధంగా స్వర్గ రధాన్ని రోటరీ క్లబ్ ఖర్చులతో డిస్టిక్ గవర్నర్ బూసి శంకర్ రెడ్డి సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆకుల స్రవంతి రుద్రప్రసాద్ మాట్లాడుతూ తీసుకొని గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న రోటరీ క్లబ్ యజమాన్యానికి గ్రామం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ మామిడాల రమేష్, బండి మల్లేష్, విజయ్ కుమార్, గ్రామ వికాస్ చైర్మన్ మామిడాల సుధాకర్, నర్సింగరావు, కుమారస్వామి, కోసం రాజమౌళి, మాజీ సర్పంచ్ సాంబయ్య, రవి, ఉప సర్పంచ్ వేణు, వార్డు సభ్యులు కష్ణమూర్తి, గణేష్, సమ్మయ్య, ఓదెల రవీందర్, బుచ్చయ్య, నవీన్, మహేందర్ వంశీ, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ ఇన్‌చార్జి మంత్రిగా 'పొంగులేటి'

- పార్లమెంట్ ఎన్నికల్లో విజయమే ధ్యేయంగా ...

మెదక్‌కు కొండా సురేఖ, ఆదిలాబాద్‌కు సీతక్క





నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి
రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి జిల్లాలకు ఇన్‌ఛార్జి మంత్రులను నియమించింది. ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా రాష్ట్ర రెవెన్యూ ప్రజా సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని నియమించారు. మంత్రి కొండా సురేఖను మెదక్‌కు, మంత్రి సీతక్కను ఆదిలాబాద్ జిల్లాకు నియమించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్కలు ఆయా జిల్లాలోని పార్లమెంటు నియోజకవర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జిలుగా వ్యవహరిస్తుండడం గమనార్హం. పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో వుంచుకునే సీఎం ఇన్‌ఛార్జి మంత్రులను వ్యూహాత్మకంగా నియమించినట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతుంది. ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా రాష్ట్ర రెవె న్యూ ప్రజాసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని నియమించారు. రాష్ట్ర ప్రభుత్వంఉమ్మడి జిల్లాల వారీగా ఇన్‌ఛార్జి మంత్రులను నియమించింది. త్వరలో పార్లమెంటు ఎన్నికలకు రంగం సిద్ధమవుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గానికి సైతంమంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ఇన్‌ఛార్జిగా నియమించిన విషయం విధిత మే. ఈ క్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా 'పొంగులేటి'ని నియమించడం చర్చనీయాంశంగా మారింది. మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గాన్ని కైవసం చేసుకోవడంలో భాగంగా రెండువిధాలుగా యోచించే 'పొంగులేటి'ని నియమించిన ట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతుంది.

కొండా సురేఖకు మెదక్
రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను ఉమ్మడి మెదక్ జిల్లాఇన్‌ఛార్జి మంత్రిగా నియమించారు. కాంగ్రెస్‌పార్టీ పరంగా వరంగల్ పార్లమెంటు ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్న విషయం విధితమే. వరంగల్ తూర్పు నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి సురేఖ గతంలో వైఎస్ మంత్రివర్గంలో మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రిగా పనిచేశారు. బీసిమహిళ నేత, అనుభ వంవుండడంతో సురేఖకు కీలకమైన మెదక్ జిల్లాను అప్పగించారు.

సీతక్కకు ఆదిలాబాద్
రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్కను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా నియమించారు. ఆదివాసీ అయిన సీతక్క ములుగు నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న విషయం విధితమే. జనాభాపరంగా ఆదివాసీలు అధికంగా వుండే ఆదిలాబాద్ జిల్లాకు సీతక్కను ఇన్‌ఛార్జిగా నియమించడం గమనార్హం. కాంగ్రెస్‌పార్టీ పరంగా ఆదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు.

పార్లమెంటు ఎన్నికలపై ఫోకస్
రాష్ట్ర ప్రభుత్వం పార్లమెంటు ఎన్నికలపై దృష్టి కేంద్రీకరించినట్లు కనిపిస్తుంది. ఉమ్మడి జిల్లాలకు ఇన్‌ఛార్జి మంత్రులను కేటాయించడంతోపాటు వారికి ఆయా పార్లమెంటు నియోజకవర్గాలను కాంగ్రెస్‌పార్టీ పరంగా ఇన్‌ఛార్జిలుగా నియమించడం గమనార్హం. ఒకవైపు కాంగ్రెస్ పార్టీ, మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో పార్లమెంటు ఎన్నికలపై పావులు కదపడంలో వేగాన్ని పెంచాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరంగల్, మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గాలకు ప్రస్తుతం బిఆర్ఎస్‌కు చెందిన ఎంపీలే వున్నారు. ఈ రెండు నియోజకవర్గాలను గెలుచుకునేలా వ్యూహాత్మకంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తుంది. త్వరలోనే పార్టీ సమావేశాలను నిర్వహించి కార్యకర్తల్లో మరింత జోష్ పెంచే ప్రయత్నం చేయనున్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వపరంగా కూడా ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో వేగాన్ని పెంచి ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల భరోసా కల్పించాలని భావిస్తున్నారు. ఆ దిశగా కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుంది.

ఎమ్మెల్యే దొంతిని కలిసిన సాయిరెడ్డిపల్లి నేతలు



నవతెలంగాణ-నెక్కొండ
నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డిని స్వగృ హంనందు మండలంలోని సాయిరెడ్డిపల్లి కాంగ్రెస్ నేతలు క లిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. సాయిరెడ్డిపల్లి గ్రామశాఖ అధ్యక్షులు బానోత్ బిచ్చ, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు పెళ్లి రవి, మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు ఓ రుగంటి రాములు, పెళ్లి యాకయ్య, మేడిద సంజీవరెడ్డి, సంపత్, హ న్మంత్‌రెడ్డి, ఈశ్వరయ్య, సురేష్, రాజు, బిక్షపతి రమణారెడ్డి, యాకయ్య, స్వామి, రమేష్, బిక్షపతి, రవి, వెంకన్న, మహేందర్‌లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఐదు పథకాలకు ఈనెల 28వ తేదీ నుండి గ్రామసభలు నిర్వహిస్తూ ప్రభుత్వం చేపట్టిన 5 పథకాలు అనగా మహాలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, చేయూత, సంబంధించిన దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు స్థానిక సర్పంచ్ గటిక సుష్మ మహేష్ తెలిపారు. గ్రామపంచాయతీలో ఈనెల 28 నుండి ఈ పథకాలకు సంబంధించిన దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉన్నాయని ఈ పథకాలకు అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పార్వతీ పరమేశ్వరుల విగ్రహ ప్రతిష్టాపన



నవతెలంగాణ-దామెర
మండలంలోని పసరుగొండలోని శివాలయంలో శ్రీపార్వతీ పంమేశ్వరుల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం సో మవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత మొదటిసారి గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి పూలమాలతో సత్కరించి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ శివపార్వతుల కపకటాక్షాలతో గ్రామ ప్రజ లు సుభిక్షంగా ఉండాలని సుఖసంతోషాలతో వారి కుటుంబాలను చల్లగా ఉండేలా దేవుని ప్రార్థించామన్నారు. శాసనసభ్యునిగా నాపై నమ్మకంతో గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయనని బాధ్యతతో పని చేస్తానని ప్రజలకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి, పోలేపాక శ్రీనివాస్, శ్రీధర్ రెడ్డి, బీరం సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ కళా సుధాకర్, దామెర శంకర్, కిన్నెర కోటి, గజ్జి విష్ణు, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

15 క్వింటాళ్ల బెల్లం, 3 క్వింటాళ్ల పటిక పట్టివేత

నవతెలంగాణ-చెన్నారావుపేట
అక్రమంగా తరలిస్తున్న 15 క్వింటాళ్ల బెల్లం, 3 క్వింటాళ్ల పటికను పట్టుకున్నట్లు ఎస్సై పస్తం శ్రీనివాస్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని నర్సంపేట-నెక్కొండ ప్రధాన రహదారిపై ఉదయం పెట్రోలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో అమీన్‌పేట గ్రామ శివారులో బొలెరో వాహనాన్ని తనిఖీ చేయగా 50 బ్యాగుల్లో 15 క్వింటాళ్ల బెల్లం, 3 క్వింటాళ్ల పటికను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే బెల్లం, పటికను అక్రమంగాతరలిస్తున్న 16 చింతల తం డాగ్రామానికి చెందిన బానోతు జుమ్మిలాల్, బొలెరో వాహన డ్రైవర్ రియాజ్‌లపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

ఎల్కతుర్తి సమీపంలో టాటా మ్యాజిక్ బోల్తా

నవతెలంగాణ-ఎల్కతుర్తి
స్టీరింగ్ రాడు విరిగి టాటా మ్యాజిక్ ఆటో ఎల్కతుర్తి గ్రామ శివారులో బోల్తా పడిన ఘటనలో పలువురు గాయాలపాలయ్యారు. వివరాల్లోకి వెళితే భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం ఇస్సిపేటకు చెందిన 10మంది టాటా మ్యాజిక్ వాహనంలో వేములవాడ వెళ్తుండగా స్టీరింగ్ రాడ్డు విరగడంతో ఎల్కతుర్తి గ్రామ శివారులో మధ్యాహ్నం 2 గంటలకు వరంగల్-కరీంనగర్ జాతీయ రహదారిపై ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఊరుగొండ శ్రీను (40)కు తీవ్రంగా, తెనుపుల గట్టయ్యకు స్వల్పగాయాలుకాగా మరో 8 మంది సురక్షితంగా బయటపడ్డారు. స్థానికులు 108కు సమాచారం అందించి క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ఎల్కతుర్తి మండలంలో వరుసగా ఇది మూడో ఘటన. లారీ కారు ఢీకొన్న ఘటనలో ఐదుగురు చనిపోయారు. మరునాడు ఆర్టీసీ బస్సు టైర్లు ఊడిపోవడంతో, 80 మంది ప్రయాణికులు క్షేమంగా బయటపడ్డారు. ఈ సంఘటన మూడోది కావడంతో ప్రజలు చర్చించుకుంటున్నారు.

కాంగ్రెస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-గీసుకొండ
కాంగ్రెస్ నూతన సంవత్సర క్యాలెండర్ ను హనుమకొండ లోని పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు అల్లం బాలకిషోర్, సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండా దంపతుల మరియు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గంలో ప్రతి గడపగడపకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల యూత్ కాంగ్రెస్ కన్వీనర్ మాదాసి శ్రీధర్, గీసుకొండ మండల నాయకులు రాష్ట్ర ఉత్తమ గ్రామ సర్పంచ్ అవార్డు గ్రహీత పర్వతగిరి రాజు,అల్లం మల్లారెడ్డి,మాదాసి రాంబాబు,శ్రీకాంత్,తాళ్ల కిరణ్ ఆత్మకూరు మండలం ఉపాధ్యక్షులు రాజ్ కుమార్ యాదవ్,పున్నం,కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

మనువాదాన్ని మట్టుపెట్టి రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.చుక్కయ్య



నవతెలంగాణ-కాజీపేట
మనువాదాన్ని మట్టుపెట్టి భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.చుక్కయ్య అన్నారు. సిపిఎం కాజీపేట మండలం కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ఆశాస్త్రీయమైన మనుధర్మాన్ని మంటల్లో దగ్ధం చేయడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చుక్కయ్య హాజరై మాట్లాడుతూ దేశ బహజన సామాజికవాదులంతా మనువాదాన్ని దేశ మట్టిలోనే పాతరేయాలని పిలుపునిస్తూ 1927 డిసెంబర్ 25 న డాక్టర్ బీఆర్.అంబేద్కర్ మను ధర్మ శాస్త్రాన్ని మహారాష్ట్రలోని రాయగడ్ జిల్లాలో వేలాది మంది దళిత బహుజనలతో కలిసి దగ్ధం చేయడం జరిగిందన్నారు. అసంబద్ధ,అనాగరికమైన ఆలోచనల ద్వారా వేయిల సంవత్సరాలుగా మనుషుల మధ్య సామాజిక అంతరాలు సృష్టించింది మనుస్మృతేనని, భారతదేశంలో మెజార్టీ ప్రజలకు సహజ సిద్ధమైన ప్రకతి వనరులను దూరం చేయడానికి దుర్మార్గమైన కర్మసిద్ధాంతాన్ని నమ్మించడానికి దుర్మార్గపు సిద్ధాంతం దేశంలో బ్రాహ్మణీయ మనువాద శక్తులు అమలు చేస్తున్నాయన్నారు. దాని దుష్ఫలితాలు నేటికి అనేక అసమానతలకు మూలాలుగా కొనసాగుతున్నాయని, మెజార్టీ ప్రజలు నిషేదించిన మనుస్మృతి భావాలను తుదముట్టించకపోతే దేశ ప్రజలు వేలఏళ్లుగా అనుభవిస్తున్న అన్ని రకాల 797 అ సమానతలు దోపిడీ వంశపారంపర్యంగా కొనసాగి, కొందరు కోటీశ్వర్లుగా, కోట్లాది మంది బికార్లుగా శాశ్వ తంగా నిలడే ప్రమాదం ఉందన్నారు. మనుధర్మశాస్త్రం భారతీయ సమాజాన్ని గతంలోను,ఇప్పుడు విస్తతంగా ప్రభావం చేస్తుందన్నారు.
ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు ఓరుగంటి సాంబయ్య. జంపాల రమేష్, సంటి రవి, కృష్ణ, శ్రీనివాస్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పేయ్ జయంతి






నవతెలంగాణ-కాశిబుగ్గ
మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయ్ 99వ జయంతి వేడుకలను సోమవారం కాశిబుగ్గలో బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బిజెపి రాష్ట్ర నాయకులు వన్నాల వెంకటరమణ, సముద్రాల పరమేశ్వర్ లు వాజ్‌పేయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి వ్యవస్థాపక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన వాజ్‌పేయ్ దేశ ప్రధానిగా మచ్చలేని స్వచ్ఛమైన పాలన అందించారని గుర్తు చేశారు.కార్యక్రమంలో బిజెపి నాయకులు సిద్దోజు శ్రీనివాస్, గుర్రపు సత్యనారాయణ, మెరుగు ప్రకాష్, గడల కుమార్, మార్టిన్ లూథర్, నాగవెల్లి సునీల్, కందుకూరి శ్రీనివాస్, బైరి మురళీకృష్ణ, గోవింద్‌సింగ్, ధర్మపురి రామారావు, ముంద్రావతి వెంకటేశ్వర్లు, రఘునా చారి, అజయ్, ఉపేందర్, కోటేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

పరకాల : పట్టణంలోని స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో సోమవారం మాజీ ప్రధాని వాజ్‌పేయి 99వ జయంతి పురస్కరించుకొని వేడుకలను నిర్వహించగా మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ ప్రపంచ దేశాల ఐక్యతకు అభివృద్ధికి కృషి చేసిన గొప్ప మహానుభావులని కొనియాడారు.
అనంతరం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మార్త బిక్షపతి, గురుప్రసాద్, ఎర్రం రామన్న, పురుషోత్తం, విజయ్, నిరంజన్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

మట్టెవాడ : మాజీ ప్రధాని అటల్ బీహారి వాజ్‌పాయ్ జన్మదిన వేడుకలను వరంగల్ అండర్ బ్రిడ్జ్ ప్రాంతంలో బిజెపి రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి వద్ధులకు, పేద ప్రజలకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మకూరు : మండల కేంద్రంలో బీజేపీ మండల కమిటీ అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం ఆధ్వర్యంలో సోమవారం మాజీ ప్రధాని వాజ్‌పేయి 99వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు డాక్టర్ పెసరు విజయచందర్ హాజరై వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పగల శ్రీకాంత్ రెడ్డి, వంగాల బుచ్చిరె డ్డి, బయ్య రమ రాజు, భయ్య పైడి, శివప్రసాద్, జెట్ట మధు, అల్లి మహేందర్, బొల్లేపల్లి రాజుగౌడ్, కోరు కొప్పుల నాగరాజ్, తిరుమల శ్రీనివాస్, సుమంత్, వేములపల్లి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాగరాజు



నవతెలంగాణ-కాశిబుగ్గ
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జన్ను అరుణాకర్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆవిష్కరించారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా సోమవారం గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్‌లోని పైడిపల్లి చర్చిలలో జరిగిన ప్రార్థనలో ఎమ్మెల్యే నాగరాజు పాల్గొన్నారు. అనంతరం పైడిపల్లి బస్టాండ్ వద్ద నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులుగా పని చేయాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేటట్లు చూడాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జన్నుఅరుణాకర్, మాజీ సర్పంచ్ జన్నుఅభిషేకం, సుధాకర్, హన్మకొం డ ఏలియా, జాన్సన్, నక్క జాషువా, రవికుమార్, బాలరాజు, కుమా ర్, ఇనుగాల సుధాకర్, కడారి మోయస్, సృజన్, యుగంధర్, శ్రీను, నరేష్‌లు పాల్గొన్నారు.

కరాటే టోర్నమెంట్‌లో శ్రీహరిణికి గోల్డ్ మెడల్

నవతెలంగాణ-హసన్‌పర్తి
హసన్‌పర్తి జడ్పీఎస్ఎస్ బాలికల పాఠశాలకు చెందిన శ్రీహరిణి 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో గోల్డ్‌మెడల్ సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సుమతిదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలకు చెందిన బక్కెర శ్రీహరిణి డిసెంబర్ 5, 6వ తేదీలలో నల్గొండలో జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే టోర్నమెంట్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. పాఠశాలావరణలో జరిగిన విద్యార్థిని అభినందన సభలో కోచ్ వంశీతో పాటు జాతీయ స్థాయికి ఎంపికైన శ్రీహరిణి సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



క్రీడల్లో గెలుపు ఓటములు సహజం



నవతెలంగాణ-వరంగల్
క్రీడల్లో గెలుపు ఓటములు సహజం అని ఇండోర్ స్టేడియం కోచ్ ఎం.శ్రీధర్ అన్నారు. వరంగల్ మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన వెటరన్స్ బ్యాడ్మింటన్ పోటీలు జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలను, క్రీడల్లో పాల్గొన్న క్రీడాకా రులకు పలువురు అభినందించారు. వివిధ విభాగాలలో విజేతలు 35 ఏళ్లపై బడిన సింగిల్స్ విభాగంలో ప్రథమ ఎం.శ్రీకాంత్, డబుల్స్ విజేతలు ఎం.దిలీప్, ఎం.శ్రీకాంత్, మిక్స్‌డ్ డబుల్ విజేతలు ఎం. జీవన్‌రావు, కష్ణవాణి, 40 ఏళ్ల విభాగంలో విజేతలు సింగిల్స్ ఎం.శ్రీకాంత్, డబుల్ విభాగంలో ప్రథమ ఎం.శ్రీకాంత్, ఎం.దిలీప్, ద్వితీయ కష్ణ, సుమంత్, 45 ఏళ్లపై బడిన వారిలో సింగిల్స్ విభాగంలో ప్రథమ షఫీ, ద్వితీయ జీ.రాజేష్, 45పైబడిన వారిలో డబుల్స్ విభాగంలో ప్రథమ రమేష్, శ్రీధర్, ద్వితీయ లక్ష్మ రెడ్డి, నవీన్, 55 ఏళ్ల సింగిల్స్ విభాగంలో విజేత కోటేష్ రావు, 60 ఏళ్ల విభాగంలో సింగిల్స్ కోటేష్ రావు గెలుపొందారని ఆయన తెలిపారు.


సీపీఐ వ్యవస్థాపక దినోత్సవాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-హన్మకొండ
డిసెంబర్ 26న భారత కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఊరూర, వాడవాడలో అరుణపతాకాలుఎగురవేసిఘనంగానిర్వహించాలని బీకేఎంయూ జాతీయ కార్యవర్గ సభ్యులు, సిపిఐ రాష్ట్ర నాయకులు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. నిజాం నిరంకుశ పాలనకు , వెట్టి చాకిరికి,దొరలదౌర్జన్యాలకు వ్యతిరేకంగా, భూమికోసం భుక్తి కోసం, సామాజిక న్యాయం కోసం , పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఎన్నెన్నో సమరాలు చేసిన చరిత్ర సిపిఐదేనన్నారు. రైతు, వ్యవసాయ కార్మిక, అసంఘటిత రంగకార్మికుల, చేతివత్తిదారుల, మహిళా, యువజన, విద్యార్థి మొదలైన ప్రజా సంఘాలను నిర్మాణం చేసి వారి హక్కుల సాధన కోసం అంకితభావంతో పోరాడుతున్నదన్నారు.

నేడు నగరంలో సీపీఐ ప్రజా ప్రదర్శన, సభ

నవతెలంగాణ-హన్మకొండ
ఈ నెల 26 భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 99వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను హనుమకొండలో ఘనంగా నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి తెలిపారు. డిసెంబర్ 26 న పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హనుమకొండలోని వెయ్యి స్థంభాల దేవాలయం నుండి పబ్లిక్ గార్డెన్ వరకు భారీ ప్రజా ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం పబ్లిక్ గార్డెన్ లో ఆవిర్భావ దినోత్సవ సభ జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శన, సభకు జిల్లా వ్యాప్తంగా పార్టీ, ప్రజా సంఘాల కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కావాలని బిక్షపతి కోరారు.

ఎన్ఐసిజీలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-వర్ధన్నపేట
వర్ధన్నపేట మండలంలో ఏసుక్రీస్తు మందిరాలలో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా క్రైస్తవులు ఉదయ కాల సమయంలోనే ఏసుక్రీస్తు ప్రార్థన మందిరాలకు చేరుకొని భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. క్రిస్మస్ పండుగ పర్వదినం సందర్భంగా వర్ధ న్నపేట పట్టణ కేంద్రంలోని న్యూ ఇండియా చర్చ్ ఆఫ్‌గాడ్ ప్రార్థ న మందిరంలో జరిగిన క్రిస్మస్ పర్వదిన వేడుకల్లో క్రైస్తవుల భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సంద్భంగా ప్రత్యేక నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేకఆకర్షణగా నిలిచింది. చిన్నపిల్లల నృ త్యాలు ఆట,పాటలతో అలరించారు. ఈ సందర్భంగా పాస్టర్ ఇమ్మడి అం థ్రయ్య మాట్లాడుతూ ఏసు ప్రభు ఆశీస్సులు మన అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. క్రీస్తు బోధించిన దయ, కరుణ, ప్రేమ ప్రపంచ మానవాళికి మార్గదర్శకాలు అని చెప్పారు. అందరికి మంచి జరగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ మత పెద్దలు సిలువేరు ఆనందం, కొండేటి కుమార స్వామి, వెంకన్న, గాయల సుమన్, చర్చి స్థలదాత డాక్టర్ సువర్ణరామయ్య, యాకూబ్, దీవెన్, రమేష్, పెద్దలు హన్మకొండ సుధాకర్, ఎర్ర ప్రేమ్ రాజ్, కొండేటి సంపత్, ఐత యాకంతం, సుధాకర్ తదితులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

2

హనుమకొండ

మంగళవారం | డిసెంబర్ 26, 2023 | www.navatelangana.com



క్రీస్తు బోధనలు సర్వజనులకు ఆచరణీయం : మంత్రి కొండా సురేఖ

















నవతెలంగాణ-మట్టెవాడ

సర్వ మానవాళికి ప్రేమను పంచిన కరుణామయుడు ఏసుక్రీస్తు అని అటవీ-పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రివర్యులు కొండా సురేఖ అన్నారు. సోమవారం వరంగల్ నగరంలోని 41వ డివిజన్‌లో గల ఖమ్మం రోడ్ కమాన్ ఎదురుగా ఉన్న ఏసుక్రీస్తు విశ్వాసుల సహవాసంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మంత్రి కొండా సురేఖ తన మనువడు కొండ శ్రేయాన్స్ మురళీకృష్ణ పటేల్ తో కలిసి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడంతో విశేషం అనంతరం అనంతరం పాస్టర్లు మంత్రి కొండా సురేఖకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మానవాళి క్రీస్తు బోధనలైన శాంతి, ప్రేమ మార్గాలను పాటిస్తూ..ప్రశాంతంగా జీవించాలన్నారు. దైవదూత యేసు క్రీస్తు ఆశీర్వాదంతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్నారు. అన్ని మతాలకు సమాన ప్రతిపత్తిని కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు. అన్ని మతాల వారి పండుగలకు ప్రాధాన్యతనిస్తూ..సోదర భావంతో..ఐకమత్యానికి ప్రతిగగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకెళ్తున్నారని చెప్పారు. ఈసందర్భంగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషిచేసిన వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజలకు, క్రైస్తవ సోదరులకు మంత్రి కొండాసురేఖ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ కాంగ్రెస్ పార్టీ సిటీ అధ్యక్షురాలు నారగోని స్వప్న-మురళీ గౌడ్, పాస్టర్లు ఏలియా, కలకోట్ల రాజు, కేడల పద్మజనార్ధన్, మంతిని సునీత,బిల్ల పవన్, కాంగ్రెస్ నాయకులు, సంఘస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

క్రీస్తు పుట్టుక ప్రపంచానికి వెలుగు : ఎమ్మెల్యే నాయిని

కాజీపేట : ఏసుక్రీస్తు పుట్టుక ప్రపంచానికి వెలుగు అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని కాజీపేట ఫాతిమా నగర్ నందుగల కేథడ్రల్ చర్చి ఆవరణలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలలో వరంగల్ పీఠాధిపతి బిషప్ ఉడుములభాలతో కలిసి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ క్రీస్తు పుట్టుక ప్రపంచానికి వెలుగు అని పాపులను రక్షించడానికి ఏసుక్రీస్తు ప్రపంచానికి మానవాళిగా జన్మించాడన్నారు. క్రీస్తు పుట్టుకకు ఒక చరిత్ర ఉందని క్రీస్తు మార్గం ప్రతి వ్యక్తి అనుసరించాలన్నారు. అనంతరంవరంగల్ పీఠాధిపతి ఉడుముల బాల మాట్లాడుతూ క్రీస్తు చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని, పాపుల నుండి ప్రజలను రక్షించడానికి క్రీస్తు పుట్టాడన్నారు,ఈ కార్యక్రమంలో ఫాతిమా చర్చి ప్రెసిడెంట్ బొక్క దయాసాగర్, టిపిసిసి కార్యదర్శి ఈవి.శ్రీనివాస్‌రావు, గంగరాపు అమత రావు, విష్ణు వర్ధన్ రెడ్డి, నాయిని లక్ష్మారెడ్డి, ఎంపీ.రాజు, డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అందరం బాగుండాలి అందులో మనం ఉండాలి : రేవూరి

పరకాల : సమాజంలో అందరం బాగుండాలి అందులో మనం ఉండాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని స్థానిక సీఎస్ఐ చర్చిలో, మండలంలోని వెలంపల్లి గ్రామంలో ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ సర్వ మతాలకు బిందువు మన దేశం అన్నారు. రాష్ట్రంలో క్రైస్తవుల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కషి చేస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో క్రైస్తవుల అభివద్ధి కోసం ప్రత్యేక సంక్షేమ అభివద్ధిని ఏర్పాటు చేసి చర్చిల పురోభివద్ధికి రాష్ట్రం ముందుంటుందని అన్నారు. అనంతరం చర్చి సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. పట్టణంలోని సీఎస్ఐ కాలనీకి చెందిన స్థానిక యువ నాయకులు మడికొండ లడ్డు ఆధ్వర్యంలో సోమవారం స్థానిక సిఎస్ఐ చర్చిలో 25 కిలోల కేక్ ఏర్పాటు చేయగా పాస్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించిన అనంతరం కేక్ కట్ చేశారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పంచగిరి జయమ్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు నలుబాల కృష్ణయ్య, క్రిస్టియన్ సోదరులు, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు. సోమవారం సీఎస్ఐ చర్చిలో మడికొండ లడ్డు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం పట్టణంలోని హన్మకొండ రోడ్డులోని సాయిబాబా మందిరం ప్రక్కన లక్ష్మి సాయి హెూటల్ లక్ష్మీపురం గ్రామ మాజీ సర్పంచ్ ఆముదాలపల్లి మల్లేశం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే ఘనంగా ప్రారంభించారు.

ప్రపంచ మానవాళి రక్షణార్ధం యేసుక్రీస్తు జననం

ధర్మసాగర్ : ప్రపంచ మానవాళి రక్షణార్ధం జన్మించిన యేసుక్రీస్తు ప్రభువు ఈ లోకానికి వెలుగై ఉన్నాడని సొసైటీ క్రైస్ట్ కరుణాపురం ఫౌండర్ రెవరెండ్ డాక్టర్ సంగాల పాల్సన్ రాజు అన్నారు. ఈ కార్యక్రమానికి సొసైటీ జనరల్ సెక్రటరీ డాక్టర్ జయప్రకాశ్ గోపు అధ్యక్షత వహించగా మండలంలోని కరుణాపురం క్రీస్తు ప్రార్ధన మందిరంలో అత్యంత వైభవోపేతంగా జరిగాయి. తొలుత పాల్సన్ రాజు కరుణాపురం గ్రామం నుండి భారీ ఊరేగింపుతో క్రీస్తుజ్యోతి ప్రార్థన మందిరానికి చేరుకున్నారు. ఆసియా ఖండంలో అతిపెద్ద మందిరం క్రీస్తుజ్యోతి ప్రార్థన మందిరంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్సన్ రాజు మాట్లాడుతూ యేసు క్రీస్తును విశ్వసిస్తే శాంతి, సమాధానం నెమ్మది కలుగుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా యేసును ఆరాధిస్తున్నారని అన్నారు. యేసు చూపిన మార్గంలో ప్రజలు అనుసరించాలని పాల్సన్ రాజు కోరారు. ఈవేడుకల్లో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ బెత్లెహేము వెళ్లాను యేసుప్రభు జన్మించిన ప్రదేశాన్ని సందర్శించానని అది నా అదష్టంగా భావిస్తున్నానన్నారు. కరుణాపురంలో పాల్సన్ రాజు చేస్తున్న సేవ ఎంతో గొప్పదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. యేసుక్రీస్తులో ఉన్న దయకరుణ, ప్రేమ, సమస్త మానవాళికి ఆదర్శమన్నారు. క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరానికి ఎలాంటి సహకారం కావాలన్న సంప్రదిస్తే సహకరిస్తానని ఈ సందర్భంగా హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, నారాయణరెడ్డి, సర్పంచ్ కలకోట అనిల్ కుమార్, కడియం శ్రీహరి సతీమణి వినయ రాణి, క్రైస్తవులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : క్రిస్మస్ పండుగ సందర్భంగా హన్మకొండ కంచరకుంటలోని బంజారాచర్చిలో క్రిస్మస్ వేడుకలు భూక్య సాంబయ్య నాయక్ అధ్యక్షులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. బంజారా ఫాస్టర్ రేవెరెంట్ వి. హనుమన్‌నాయక్ ఆధ్వర్యంలోక్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బోడ సూర్య, రవీందర్, ఇంద్రజిత్, శీను, మోహన్ నరేందర్‌లు పాల్గొన్నారు.

శాయంపేట : మండల పరిధిలోని 24 గ్రామాలలోని క్రైస్తవ మందిరాలలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం క్రీస్తు జయంతి మహెూత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. క్రైస్తవ మందిరాలలో ఆయా పాస్టర్‌లు ప్రత్యేక ప్రార్థనలు చేసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కొత్తగట్టు సింగారంలో పాస్టర్ గంగారపు సురేష్ ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహించగా, చర్చి యూత్ ప్రెసిడెంట్ పెంబర్తి రామకృష్ణ పర్యవేక్షణలో సంగీత గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

క్రీస్తు జనన సారంశం ప్రపంచానికి మార్గదర్శకం : పెద్ది

నర్సంపేట : యేసు క్రీస్తు జనన సారంశం ప్రపంచానికి మార్గదర్శకమని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని సీఎస్ఐ చర్చి, తదితర చర్చిలలో క్రిస్‌మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.తెల్లవారు జామున మొదలైన ప్రార్థనలలో క్రైస్తవులు హాజరు కాగా ఫాస్టర్‌లు బైబిల్‌లోని క్రీస్తు జనన సారంశాన్ని, అనుసరించాల్సిన మార్గాన్ని ఉద్బోదించారు. సీఎస్ఐ చర్చిలో ముఖ్య అతిథిగా పెద్ది సుదర్శన్ రెడ్డి క్రిస్‌మస్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ మాట్లాడారు. యావత్తు ప్రపంచం భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక పరిశుద్ధతో క్రిస్మస్ వేడుకల్లో పాలుపంచుకోవడం సంతోషకరమన్నారు. బైబిల్‌లో యేసు క్రీస్తు ప్రస్తావించిన ప్రతిఅంశాన్ని క్రైస్తవులు పాటిస్తూ ప్రపంచ శాంతికై అనుసరిస్తున్నారన్నారు. నియోజకవర్గ ప్రజలు క్రీస్తు ఆశీర్వాదంతో సుఖసంతోషాలతో జీవనం సాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఐ ఫాస్టర్ రెవరెండ్ ఈ.పౌలు, మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్, మునిగాల వెంకట్ రెడ్డి, బీఆర్‌స్ నాయకులు, నాగెల్లి వెంకట్‌రెడ్డి, నాగిశెట్టి ప్రసాద్, చర్చి సంఘ పెద్దలు కంపెల్లి సురేష్, ఎర్ర శ్రీకాంత్, కోట డేవిడ్, ఎంఎస్.ప్రభాకర్ పాల్గొన్నారు.

మంచిని ఆచరిస్తూ సేవాభావం కలిగి ఉండాలి :కేఆర్.నాగరాజు

వర్ధన్నపేట : ప్రజలందరూ మంచినీ ఆచరిస్తూ ప్రేమ స్వభావం కలిగి ఏసుక్రీస్తు చూపించిన మార్గం అనుసరిస్తూ అందరు బాగుండాలని అందులో మనం ఉండాలి అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజ్ అన్నారు. సోమవారం క్రిస్మస్ పర్వదిన పురస్కరించుకొని వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో చర్చీ డోలి ప్రార్థన మందిరంలో నిర్వహించిన క్రిస్మస్ ప్రత్యేక ప్రార్ధనవేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఫాస్టర్స్ తో కలిసి కేక్ కట్ చేసి క్రైస్తవులందరికీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏసు క్రీస్తు ఆశీస్సులతో ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో సుపరిపాలన చేస్తూ ప్రజల అవసరాలు తెలుసుకొని వాటి పరిష్కారం కోసం సేవకుడిగా పని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ప్రభుదాస్, వర్ధన్నపేట మున్సిపల్ కౌన్సిలర్ లు సుధీర్, భూక్యా సరిత, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం.డి అఫ్సర్, చోటే, రాయపురం సాంబయ్య కొండేటి బాలకష్ణ, సంఘ పెద్దలు డాక్టర్ కొండేటి శ్రీనివాస్, రమేష్, శోభన్, సుదర్శన్, భాస్కర్, రాజులు పాల్గొన్నారు.

పర్వతగిరి : మండలం లోని ఏనుగల్లు బాపిస్ట్ చర్చిలో సోమవారం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం క్రిష్టియన్ లకు క్రిస్మస్ పర్వదిన సందర్భంలో శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చర్చి కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కు శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు.

గోపనపల్లి చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య పాస్టర్స్ ప్రభాకర్, ప్రవీణ్ లు ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి నాగార్జున,నాయకులు గొల్లపల్లి రాములు, ఎండి.సలీం తదితరులు పాల్గొన్నారు. అలాగే చింతనెక్కొండ, పర్వతగిరి, కొంకపాక, చౌటపల్లి,కల్లెడ,అన్నారం షరీఫ్,వడ్లకొండ, దౌలత్‌నగర్ గ్రామాల్లో ఉన్న చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

నెక్కొండ :మండలంలోని ఆయా గ్రామాల్లో ఊరూరా ఘనంగా క్రిస్మస్ వేడుకలను సోమవారం నిర్వహించుకున్నారు. ఆయా గ్రామాల్లోని చర్చిలో ఉదయం వేకువజాము నుంచే ప్రత్యేక ప్రార్ధన కార్యక్రమాలను నిర్వహించారు. ఆయా గ్రామాల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్, టిఆర్ఎస్ నేతలు పాల్గొని కేక్‌కట్ చేసి క్రైస్తవులకు శుభాకాంక్షలు చెప్పారు.

రాయపర్తి : మండలంలో సోమవారం తెల్లవారుజాము నుంచి క్రిస్మస్ వేడుకలు ప్రారంభమయ్యాయి. చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇం దు కోసం చర్చీలను విద్యుత్తు దీపాలతో అలంకరించారు. ఏసుక్రీస్తు జన్మవృత్తాంతాన్ని తెలిపే పశువుల పాక, క్రిస్మస్ ట్రీ, పునరుత్థానానికి చిహ్నంగా ఏర్పాటు చేశారు.నక్షత్రాలతో చర్చిలు కొత్త శోభ సంతరించుకున్నాయి. కొత్తూరు గ్రామంలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్, సర్పంచ్ కందికట్ల స్వామి ముఖ్యఅతిథులుగా పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలోఎంపీటీసీ కందికట్ల రాధమ్మరాజయ్య, దొమ్మాటి శుభాష్, కందికట్ల విజయ్ కుమార్, చర్చ్ ఫాదర్స్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. మహబూబ్ నగర్‌లో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొనిసర్పంచ్ గాదె హేమలత రవీందర్ రెడ్డి వృద్ధులకు బ్లాంకెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సామిసంస్థ పాస్టర్ యానాల సామెల్, బీరెల్లి సాంబయ్య, రాజు, ఇల్లందల రవి, శారద, పద్మ పాల్గొన్నారు.















హసన్‌పర్తిలో ఘనంగా సుపరిపాలన దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్‌పర్తి 66వ డివిజన్ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని అటల్ బీహారి వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకొని సుపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ 66వ డివిజన్ కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్ మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారివాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళలర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంలో జవాబుదారితనం గురించి భారత



ప్రజలలో అవగాహన పెంపొందించడం ద్వారా ప్రధానమంత్రి వాజ్‌పేయిని గౌరవించటానికి 2014లో గుడ్ గవర్నెన్స్ డే స్థాపించబడిందన్నారు. వాజ్‌పేయి అనునిత్యం దేశ భద్రత కోసం ఆలోచించే మహెూన్నతమైన దేశభక్తుడని కొనియాడారు. శత్రువులని సైతం తన మిత్రులుగా మార్చుకునే అజాతశత్రువు వాజ్‌పేయి అని అన్నారు. యావత్ భారత ప్రజలు ఆ మహనీయుని స్మరించుకోవాలని అన్ని వర్గాల వారు ఆదరించే నాయకుడని పేర్కొన్నారు.

అనంతరం డాక్టర్ సోమశేఖర్‌కు చెందిన శివరచన ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేసారు.

ఈకార్యక్రమంలో భాజపా వరంగల్ పార్లమెంటు కన్వీనర్ తాళ్లపెల్లి కుమారస్వామి, డివిజన్ అధ్యక్షుడు మేకల హరిశంకర్, ప్రధాన కార్యదర్శి మట్టేడ సుమన్, ఉపాధ్యక్షులు వేల్పుల చిన్న రమేష్, కార్యదర్శులు ఇమ్మడి కరుణాకర్, దాట్ల సునీల్, యువ మోర్చా డివిజన్ అధ్యక్షులు కుంభార్కర్ సాయి కిరణ్, కందుకూరి శ్రీకాంత్, ఆకుతోట సాంబయ్య, శీలం బిక్షపతి, వెంగళ శ్రీనివాస్, దాది మధుసూదన్, మొట్టె రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మూడ్ రాజుకు డాక్టరేట్

నవతెలంగాణ-హసన్‌పర్తి



ములుగు జిల్లా వెంకటేశ్వరపల్లి మండలం శివతండాకు చెందిన నిరుపేద గిరిజన లంబాడ కుటుంబంలో జన్మించిన మూడ్ రాజు డాక్టరేట్ పట్టా పొందారు. కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు విభాగం పరిశోధకుడు మూడ్ రాజుకు కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. వరంగల్ జిల్లా గిరిజన సాహిత్య, సాంస్కృతిక అను శీలన అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి గాను డాక్టరేట్‌ను ప్రధానం చేసినట్లు కాకతీయ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి తెలిపారు. తెలుగు విభాగం ప్రొఫెసర్ పంతంగి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో మూడ్ రాజు తన పరిశోధన గ్రంథాన్ని పూర్తి చేశారు.

పీఎం జన్‌ధన్ యోజనపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-లింగాలఘనపురం



భారత్ వికసిత సంకల్ప యాత్రలో భాగంగా సోమవారం లింగాలగణపురం, కొత్తపల్లి గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాల అయిన పీఎం జన్‌ధన్ యోజన, సురక్ష యోజన, ముద్ర యోజన వంటి అనేక కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బీఐ కౌన్సిలర్ రవివర్మ, ఏపీజీవీబీ క్షేత్ర సహాయకులు వీరాంజనేయులు, సీ.సీ. శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ కిరణ్, సర్పంచ్‌లు విజయ్ మనోహర్, తుంగ స్రవంతి, పంచాయతీ కార్యదర్శి సంతోషి, ఏఎన్ఎం, వీవోఏలు తహరబే గం, స్వాతి, పద్మ, బాబు, రేఖ, ఆశా కార్యకర్తలు శ్రీదేవి, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



తిరుమల తిరుపతిలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు సోమవారం దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిచిన యశస్విని రెడ్డి కుటుంబ సమేతంగా తిరుపతికి వెళ్లారని పార్టీ వర్గాలు తెలిపాయి. దర్శనంలో భాగంగా తిరుమల తిరుపతిలో కొండపైకి మెట్ల మార్గంలో నడుచుకుంటూ వెళ్లారని తెలిపారు.

అనాథ వృద్ధులకు బ్రెడ్స్, పండ్లు పంపిణీ

నవతెలంగాణ-జనగామ

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, నీలిమ దంపతుల వివాహ దినోత్సవం క్రిస్మస్ సందర్భంగా సోమవారం స్థానిక అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు బ్రెడ్స్, పాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి దంపతులు కలకాలం చల్లగా జీవించాలని వృద్ధ దంపతులు ఆశీర్వచనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తిప్పారపు విజయ్ కుమార్, జిట్టా శ్రీశైలం యాదవ్, మామిడాల రాజు, పానుగంటి ప్రవీణ్ కుమార్, దేవునూరి సతీష్, పులి భరత్ కుమార్, మునిపట్ల క్రాంతి కుమార్, ఎండీ అబ్దుల్ పాల్గొన్నారు.



సాయిబాబా గుడి నిర్మాణం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రంలోని ఎస్సీ, బీసీ కాలనీలో ఎంపీడీవో కార్యాలయం ముందు సాయిబాబా మందిరం నిర్మాణం పనులలో భాగంగా సోమవారం గుడి స్లాబ్ పనులు సర్పంచ్ విజయమనోహర్, ఎంపీటీసీ భిక్షపతి, నిర్మాణ కమిటీ అధ్యక్షుడు నాగరాజు ప్రారంభించారు.కాలనీవాసులు ఎంతో శ్రమించి భక్తి శ్రద్ధలతో సాయిబాబా మందిరం నిర్మాణం దాతల సహకరంతో నిర్మిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు ఎడ్ల రాజు, వీరయ్య, మల్లేశం, రాజశేఖర్, కమిటీ సభ్యులు తిరుమల్లయ్య, భాస్కర్, శ్రీకాంత్, విష్ణు, ఎల్లయ్య, సత్యనారాయణ, కె.వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



విజ్ఞానం కోసమే విహార యాత్రలు

- ప్రధానోపాధ్యాయులు సోమన్న

నవతెలంగాణ-పాలకుర్తి

విద్యార్థినీ, విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించేందుకే విహార యాత్రలు చేపట్టామని విసునూరు ప్రాథమికోన్నత ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమన్న తెలిపారు. సోమవారం మండలంలోని విసునూరు ప్రాథమికోన్నత ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులను చారిత్రాత్మక ఆలయం భద్రాచలం, పర్ణశాల, కిన్నెరసాని ప్రాజెక్టును సందర్శించారు. చారిత్రాత్మక ప్రాంతాల గురించి విద్యార్థినీ, విద్యార్థులకు సోమన్నతో పాటు ఉపాధ్యాయులు వివరించారు. చదువుతోపాటు సమాజం పట్ల విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డీ.కవిత, టీ.హేమలతతో పాటు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పొలాస సోమయ్య, వైస్ చైర్మన్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల చేయూత అభినందనీయం

- ప్రధానోపాధ్యాయుడు గంగిశెట్టి రమేష్ కుమార్

నవతెలంగాణ-పెద్దవంగర

గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి పూర్వ విద్యార్థులు చేయూతనందించడం అభినందనీయమని అవుతాపురం జెడ్పీ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు గంగిశెట్టి రమేష్ కుమార్ అన్నారు. పాఠశాలలో 2000-01 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమకు విద్యా బుద్ధులు నేర్పిన అలనాటి గురువులు రవీందర్, నర్సింహా మూర్తి, రావులను శాలువాలతో సత్కరించారు. అనంతరం పూర్వ విద్యార్థులు అలనాటి మధుర స్మృతులను నెమరువేసుకుని, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలకు పది వేల రూపాయల ఫర్నీచర్ బహూకరించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు వేముల సంతోష్, సోమన్న, మల్లేశం, రాజు మాట్లాడుతూ గురువులు నేర్పిన విద్యతోనే సమాజానికి తమకు తోచిన స్థాయిలో సేవలు అందిస్తూ నేటి తరానికి ఆదర్శంగా ఉంటామన్నారు. తోటి స్నేహితులు గతంలో వేరువేరు కారణాలతో బెల్లంకొండ అనిల్, పిండి శ్రీనివాస్, కవిత మృతి చెందగా, వారి కుటుంబాలకు 35 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. పూర్వ విద్యార్థులంతా కలిసి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. గతంలో మృతి చెందిన స్నేహితులతో పాటు, అలనాటి గురువు లక్ష్మినారాయణలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రవి, హరీష్, శ్రీనివాస్, షబ్బీర్, మురళి, మోహన్, రంజిత, సరిత, విజయ్, అనేష్, కృష్ణ, మల్లేష్, అశోక్, అనిత, హేమలత, రమాదేవి, అంజయ్య, మస్తాన్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

నాలుగు దశాబ్దాల తర్వాత జనగామలో.... రసవత్తర రాజకీయాలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

నాటి తెలంగాణ సాయుధ పోరాటం నుండి మొన్నటి రాష్ట్ర సాధన మొదలుకొని ఇటీవ జిల్లా సాధన వరకు జరిగిన పోరాటంలో దేశాన్ని ఆకర్షించిన జనగామ జిల్లాలో ఇప్పుడు రసవత్తరమైన రాజకీయాలు జరుగుతున్నాయి. నాలుగు దశాబ్దాలుగా పార్టీల ఏక చక్రాధిపత్యంగా జరిగిన రాజకీయాలను చూసిన జనగామ జిల్లా ప్రజలు ఇటీవల జరుగుతున్న పరిణామాలను ఆసక్తికరంగా పరిశీలిస్తున్నారు. దాదాపు 40 సంవత్సరాలుగా జనగామలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీల నాయకులు ఏది చెప్తే అది ఇక్కడ జరుగుతుండేది. ఒక్క1999 నుండి 2004 వరకు మినహాయిస్తే ఆయా పార్టీలది ఏకచత్రాధిపత్యమే అని చెప్పాలి. 1999లో కాంగ్రెస్ పార్టీ నుండి పొన్నాల లక్ష్మయ్య శాసనసభ్యునిగా ఎన్నికయ్యారు. అప్పుడు రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండటంతో ఆయన ప్రతిపక్ష ఎమ్మెల్యేగా కొనసాగారు.అంతకుముందు 1994 నుండి 1999 వరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉండేది, అప్పుడు అధికార పార్టీ మిత్రపక్ష శాసనసభ్యులు సీపీఎం అభ్యర్థి సిహెచ్ రాజారెడ్డి శాసనసభ్యులు కొనసాగారు. 1984లో జరిగిన ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ సాధించిన తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, సినీ తార నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 1982లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం అనంతరం 1983లో జరిగిన శాసనసభ సాధారణ ఎన్నికల్లో జనగామ నుండి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన రొండ్ల లక్ష్మారెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. ఆ తర్వాత జరిగిన రాజకీయ పరిణామాలతో ఆయన నాదెండ్ల భాస్కర్ రావు వర్గంలోకి వెళ్లిపోయారు. ఆతర్వాత 1984 నుండి జరిగిన శాసనసభ ఎన్నికల్లో నందమూరి తారకరామారావు మరణించేంత వరకు జనగామ శాసనసభ టికెట్‌ను టిడిపి కేటాయించకుండా మిత్రపక్షాలైన సీపీఎంకు కేటాయించారు. 1984లో జరిగిన ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థి ఏసీ రెడ్డి నరసింహారెడ్డి జనగామ ఎమ్మెల్యేగా గెలుపొంది 1989 వరకు కొనసాగారు. 1989లో జనగామ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గెలుపొందిన పొన్నాల లక్ష్మయ్య రాష్ట్ర క్యాబినెట్లో మత్స్యశాఖ మంత్రిగా కొనసాగారు. 1994లో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నందమూరి తారకరామారావు తిరిగి మూడోసారి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. 1994 నుండి 1999 వరకు సీపీఎం అభ్యర్థి సిహెచ్ రాజారెడ్డి శాసనసభ్యులుగా జనగామ నుండి కొనసాగారు. ఆ తర్వాత 1995లో జరిగిన ఆగస్టులో జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా అధికారాల్లోకి వచ్చారు. 1999లో తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడంతో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టి 2004 వరకు కొనసాగారు. 1995 నుంచి 2004 వరకు జనగామ నియోజకవర్గంతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలుగుదేశం పార్టీ హవా కొనసాగింది. 2004లో జరిగిన సాధారణ శాసనసభ ఎన్నికల్లో జనగామ రాజకీయాల్లో రసవత్తరమైన పరిణామాలు జరిగాయి. ఇక్కడి నుండి శాసనసభ్యులుగా గెలుపొందిన పొన్నాల లక్ష్మయ్య రాష్ట్ర క్యాబినెట్లో భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలయజ్ఞంలో ఆయన కీలకమైన పాత్ర పోషించారు. 2009లో మరోసారి గెలుపొందిన పొన్నాల లక్ష్మయ్య 2014 వరకు మంత్రిగా కొనసాగారు.

తెలంగాణ ఆవిర్భావంతో...

2014 జూన్‌లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భావించే సమయానికి స్థానిక శాసనసభ్యులు పొన్నాల లక్ష్మయ్య తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. అప్పట్లో జరిగిన ఎన్నికల్లో ఆయన ఓటమి పాలయ్యారు. 2014, 2019లో ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి శాసనసభ్యులుగా ఎన్నికవ్వవడమే కాకుండా రాష్ట్రంలో టిఆర్ఎస్ ఏకచిత్రాధిపత్యం కొనసాగింది. దీంతో జనగామ జిల్లాలో టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆడింది ఆటగా, పాడింది పాటగా



కొనసాగింది. 2023 డిసెంబర్‌లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి శాసనసభ్యులుగా ఎన్నికైనప్పటికీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ తరపున అభ్యర్థిగా పోటీ చేసిన కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆ పార్టీ తరపున నియోజకవర్గం ఇన్చార్జిగా కొనసాగుతున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవులకు ఇచ్చే బహుమతుల పంపిణీలో ప్రోటోకాల్ పాటించలేదంటూ స్థానిక శాసనసభ్యులు పళ్లా రాజేశ్వర్ రెడ్డి జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్యను ఆయన చాంబర్లో నిలదీశారు. దీంతో జిల్లా ప్రజలు చాలా రోజుల తర్వాత జనగామ జిల్లాలో ఆసక్తికరమైన రాజకీయాలు నెలకొంటున్నాయని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. రాజకీయాలు ఎప్పుడు కూడా ఏకచిత్రాధిపత్యంగా కాకుండా ప్రతిపక్షము, అధికారపక్షము అంటూ రెండు కొనసాగాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణకు సర్వం సిద్ధం

- జిల్లా కలెక్టర్ సీహెచ్.శివలింగయ్య

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్/జనగామ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించేందుకు జిల్లా అధికారులు, ఆయా కార్యక్రమాలను నిర్వహించేందుకు అధికారులను ప్రత్యేకంగా నియమించామని, పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు పర్మార్ పింకేశ్ కుమార్, సుహాసినిలతో కలిసి ఆయన ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన 6 గ్యారంటీల అమలు కోసం ఈనెల 28 నుండి జనవరి 6 వరకు సంబంధిత అర్హుల నుండి దరఖాస్తులను స్వీకరణ కోసం ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టిందని, అందుకోసం జిల్లా వ్యాప్తంగా అధికారులు సిద్ధంగా ఉండాలని చెప్పారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించడానికి అధికారులు అందరూ సిద్ధంగా ఉండాలని, నియోజకవర్గం, మండలం, గ్రామస్థాయిలలో ప్రత్యేక అధికారులను, బృందాలను నియమించి మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్ల, చేయూత, రైతు భరోసా, తదితరుల ఆరు గ్యారెంటీ పథకాల కోసం ఉదయం 8 నుండి 12



గంటల వరకు, మధ్యాహ్నం 2 నుండి 6 గంటల వరకు రెండు దఫాలుగా స్వీకరించాలని చెప్పారు. ప్రజలకు చేరువగా పాలన అందించడానికి తెలంగాణ ప్రభుత్వం ఈ పథకం ప్రవేశపెట్టిందని, జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకు దశలవారీగా సామాజిక భద్రత సంక్షేమ పథకాలు, 6 గ్యారంటీలు అందించడం కోసం ఈ పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకరంగా చేపట్టిందన్నారు. దరఖాస్తుదారుల సౌకర్యార్థం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి వారికి కావలసిన కుర్చీలు, టెంట్లు, త్రాగునీరు, మహిళలకు పురుషులకు వేరువేరుగా క్యూ లైన్లు తగితర సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. ప్రజా పాలన దరఖాస్తులకు గ్రామంలో దరఖాస్తుల స్వీకరణకు ఒకరోజు ముందు ప్రతీ గ్రామంలో, వార్డుల్లో దండోరా వేసి సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. సందేశం వినిపించి కార్యక్రమాలను ప్రారంభించాలని తెలిపారు. గ్రామస్థాయిలో గ్రామపంచాయతీ కార్యాలయంలో, పట్టణ స్థాయిలో వార్డు కార్యాలయాల్లో కార్యక్రమాలు నిర్వహించాలని, కార్యక్రమాలు నిర్వహించబోయే తేదీలు, సమయాలను ముందస్తుగా ప్రజలకు తెలపాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. దరఖాస్తు చేసుకున్న ప్రతీ దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వారికి తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని, ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారులు, ఎంపీడీవోలు, ఎమ్మార్వోలతోపాటు జిల్లా పరిషత్ సీఈఓ అనిల్ కుమార్, సిపిఓ ఇస్మాయిల్, డిఆర్డిఓ మొగులప్ప, డిపిఓ రంగాచారి, జనగామ, స్టేషన్‌ఘనపూర్ ఆర్డీవోలు మురళీకృష్ణ, రామ్మూర్తి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రశాంత్, డిఎస్ఓ రోజా రాణి, బిడబ్ల్యు జయంతి, ఇతర శాఖల అధికారులు, కలెక్టర్ పరిపాలనాధికా రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సర్కారు కుట్రలను తిప్పికొట్టాలి

- కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత

నవతెలంగాణ-జనగామ

బీజేపీ సర్కారు కుట్రలను తిప్పికొట్టాలని, రాజ్యాంగ పరిధిలోని మనుస్మృతిని ఎదుర్కోవాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత అన్నారు. సోమవారం జనగామ పట్టణంలోని ఏసి రెడ్డి నగర్‌లో కేవీపీఎస్ ఆధ్వర్యంలో మనుస్మృతి దహన దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమానవీయ మనుస్మృతి గ్రంథాన్ని దహనం చేశారు. అనంతరం కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లర్ల లలిత మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా రాజ్యాంగం పరిధిలోనే మనుస్మృతిని ఎదుర్కోవాలన్నారు. ఆర్ఎస్ఎస్ రిమోట్ కంట్రోల్‌తో పనిచేస్తున్న కేంద్ర బీజేపీ సర్కార్ రాజ్యాంగం రద్దుకు చేస్తున్న కుట్రలను తిప్పికొడుతూ రాజ్యాంగాన్ని రక్షించుకోవడం ద్వారా మనుషుల మధ్య ద్వేషాన్ని నింపిన అనైక్యతను సృష్టించిన మనుస్మృతిని ప్రతిఘటించాలని పిలుపు నిచ్చారు. ప్రపంచంలో ఎక్కడా లేనంతగా భారత దేశంలో సామాజిక అసమానతలను సృష్టించి, వివక్షతలకు మను అధర్మ శాస్త్రమే మూలమన్నారు. ఆశాస్త్రీయమైన అమానవీయమైన మనుధర్మ శాస్త్రాన్ని నిషేధించాలన్నారు . ఈ దేశంలో నూటికి 90 శాతం మందికి చదువు సంపదలు దూరం చేసి కేవలం 10 శాతం మంది కోసం మెజార్టీ ప్రజలను బానిసలుగా మార్చిందన్నారు. మనువాదాన్ని ఈ దేశ మట్టిలోనే పాతరేయాలని పిలుపునిస్తూ 1927 డిసెంబర్ 25న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనుధర్మ శాస్త్రాన్ని మహారాష్ట్రలోని మహాడ్ పట్టణం చౌదార్ చెరువు మంచినీళ్ల పోరాటం ప్రారంభిస్తూ రాయగడ్ జిల్లాలో వేలాది మందితో కలిసి దగ్ధం చేశారన్నారు. అదే సందర్భాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా మనుధర్మ శాస్త్రానికి ప్రజలు నిప్పు పెడతారని చెప్పారు. అసంబద్ధమైన, అనాగరికమైన ఆలోచనల ద్వారావేల సంవత్సరాలుగా మనుషుల మధ్య సామాజిక అంతరాలు సృష్టించింది మనుస్మృతేనన్నారు. భారతదేశంలో మెజార్టీ ప్రజలకు సహజ సిద్ధమైన ప్రకృతి వనరులను దూరం చేయడానికి దుర్మార్గమైన కర్మ సిద్ధాంతాన్ని నమ్మించడానికి ప్రపంచంలో మరెక్కడలేని విధంగా ఈ దుర్మార్గపు సిద్ధాంతం మన దేశంలో బ్రాహ్మణీయ మనువాద శక్తులు అమలు చేస్తున్నాయన్నారు. దాని దుష్ఫలితాలు నేటికి అనేక అసమానతలకు మూలాలుగా కొన



సాగుతున్నాయన్నారు. సకల సంపదలను మెజార్టీ ప్రజలకు నిషేధించిన మనుస్మృతి భావాలను తుదముట్టించకపోతే ఈ దేశ ప్రజలు వేల ఏండ్లుగా అనుభవిస్తున్న అన్ని రకాల వివక్షతలు అసమానతలు దోపిడీ వంశపారంపర్యంగా కొనసాగి కొందరు కోటీశ్వర్లుగా, కోట్లాది మంది బికార్లుగా శాశ్వతంగా నిలబడే ప్రమాదం ఉందన్నారు. మనుధర్మశాస్త్రం భారతీయ సమాజాన్ని గతంలోను, ఇప్పుడు విస్తృతంగా ప్రభావితం చేస్తుందన్నారు. బ్రాహ్మణ ఆధిపత్యాన్ని కాపాడటానికి, దోపిడి వ్యవస్థ రక్షణకై పుట్టిందే మనువాదం అన్నారు. చట్టం ముందు అందరూ సమానులేనన్న భారత రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి మనుస్మృతిని ఈ దేశంలో తిరిగి ప్రవేశపెట్టడానికి బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు కుట్రలు కుతంత్రాలు చేస్తున్నాయని మనస్మార్తి భావజాలాన్ని మట్టిలో పాతరేసి రాజ్యాంగాన్ని ఎత్తిపట్టడానికి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో రాజ్యాంగ రక్షకులంతా ఏకమై బీజేపీ మనువాద విధానాలను ఓడించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పసిలాది ఎల్లమ్మ, కోనేటి ప్రేమలత, గంగపురం సరిత, గంగమ్మ దేవేంద్ర, భానుప్రియ, మరియమ్మ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గోవుల పంపిణీ

నవతెలంగాణ-దేవరుప్పుల



మండలంలోని లకావాత్, తూర్పు తండాల్లో తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ చేతుల మీదుగా పది మంది రైతులకు ఇరవై లేగ దూడలను పంపిణీ సోమవారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేగ దూడలు వేములవాడ శివాలయంలో శివునికి ఇష్టమైన వాహనం నంది కనుక భక్తులు శివునికి ఇష్టమైన కోడెలను మొక్కుబడిగా చెల్లించుకుంటారు. భక్తుల విశ్వాసం మేరకు కోడే దూడలను పేద రైతులైన వారికి వ్యవసాయానికి రైతులకు ఉపయోగపడుతుందని రైతుల మేలుకొరకై ఈ కార్యచరణ చేపట్టామని, వాటిని పోషించలేని స్థితిలో రైతులు ఉన్నట్లయితే తిరిగి గోశాలకు అప్పగించాలని పిలుపు నిచ్చారు. ఎట్టి పరిస్థితుల్లో రైతులు ఈ మొక్కుబడిగా వచ్చిన కోడెలను అమ్మకూడదని హెచ్చరించారు. రైతులు గ్రామ ప్రజలు క్షేమంగా ఉండుటకు, వ్యవసాయానికి ఉపయోగించుకుని బాగుండాలని, మహేష్ అగర్వాల్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గోశాల రాష్ట్ర అధ్యక్షులు గాడిపెల్లి రాజేశ్వరరావు, గజ్జల రాధాకృష్ణ, గ్రామ సర్పంచ్ నెహ్రూ సత్తమ్మ,వార్డ్ మెంబర్ క్రాంతి గోశాల నిర్వాహకులు లకావాత్ అశోక్, భూక్యా పుని, గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సీఎం సీపీఆర్‌వోను కలిసిన యాకయ్య

నవతెలంగాణ-పాలకుర్తి



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీపీఆర్‌వోగా నియమితులైన బోరెడ్డి అయోధ్యరెడ్డి నుండి సోమవారం మోకు దెబ్బ రాష్ట్ర కన్వీనర్ మొలుగూరి యాకయ్య మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం యాదాద్రి జిల్లా తురుకపల్లిలో నిర్వహించిన పడిపూజలో యాకయ్య పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి. క్రిస్టమస్ వేడుకలను పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలో గల బస్టాండ్ ప్రక్కన జీసస్ ఫర్ ఆల్ మినిస్ట్రీ చర్చిలో ఫాదర్ మోజెస్, సిస్టర్ ఇవాంజలి, పాస్టర్ ఇమ్మడి సుజాత, కొప్పుల సుధాకర్ రావు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. క్రిస్టమస్ వేడుకలకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమార్ స్వామి గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర సంస్కృతి విభాగం అధ్యక్షులు చక్రాల రఘు, మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, మాజీ ఎంపీపీలు కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, గద్దం యాక సోమయ్యలు పాల్గొని కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏసుక్రీస్తు స్ఫూర్తితో తెలంగాణలో పాలన కొనసాగుతుందన్నారు. క్రైస్తవుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. మండల కేంద్రంలో ఎలా కార్మెల్ కాన్వెంట్ స్కూల్లో గల కార్మెల్ చర్చిలో ఫాదర్ రాజారెడ్డితో పాటు ప్రిన్సిపాల్ లిజ్‌బెత్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు.

పెద్దవంగర : క్రిస్మస్ వేడుకలను మండల వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటుగా గ్రామాల్లోని చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనల్లో క్రైస్తవులు ఏసుప్రభును కొలుస్తూ, భక్తులు ఆలాపించిన దైవభక్తి గీతాలు, కీర్తనలు అలరించాయి. అనంతరం కేక్ కట్ చేసి, ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పాస్టర్లు ఏసుక్రీస్తు జన్మదిన విశిష్టతను వివరించారు. ఏసుక్రీస్తు జీవితం, బోధనలు అనుసరణీయమని పాస్టర్లు డేవిడ్ రాజు, డానియల్, శ్రీనివాస్ పేర్కొన్నారు. నిస్వార్థమైన ప్రేమతో ప్రతీ ఒక్కరినీ ఆదరించాలన్న ఏసుక్రీస్తు బోధనలు అనుసరిస్తూ ప్రతీఒక్కరూ ఆనందమయ జీవితం గడపాలని ఆకాంక్షించారు.

మరిపెడ : క్రిస్మస్ వేడుకల సందర్భంగా మరిపెడ మండలంలో సోమవారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ మేరకు కున్యతండ బేతేలు ప్రార్థన మందిరంతోపాటు చర్చిలలో జరిగిన వేడుకలకు ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ వారి సతీమణి డాక్టర్ ప్రమీలలు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేద వృద్ధులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. పాస్టర్ యస్ దావీదు, మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని బేతేలు ప్రార్థన మందిరంలో క్రిస్మస్ వేడుకలకు వరంజిత్ బాబు, స్వీకర్, పాస్టర్ యస్ దావీదు అధ్వర్యంలో క్రిస్మస్ కేక్, పేద కుటుంబాలకు చీరల పంపిణీ చేశారు. వివిధ కేంద్రాల్లో జరిగిన కార్యక్రమంలో పాస్టర్లు, క్రిస్టియన్ల అసోసియేషన్ నాయకులు ఉప్పల జాషువా వెంకటేశ్వర్లు, భాస్కర్, రామాచారి, డేవిడ్, గుమ్మడి ప్రభాకర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాజుద్దీన్, వివిధ చర్చలకు చెందిన పాస్టర్లు, దేవుని బిడ్డలు పాల్గొన్నారు.

గార్ల : ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మండలంలోని గార్ల, పినిరెడ్డిగూడెం, నగరం, బుద్దారం, శేరిపురంలో ఆర్‌సియం చర్చిలో గార్ల, జీవంచిపల్లి, సీతంపేట, అంబేద్కర్‌నగర్, ముల్కనూరు, పుల్లూరు, పోచారం, రాంపురం తదితర గ్రామాలలో పెంత్ కోస్తు, సిఎస్ఐ తదితర సంఘాల అధ్వర్యంలో క్రిస్మస్ పండగ వేడుకలను అంగరంగవైభవంగా నిర్వహించారు. ఆర్‌సియం చర్చిలలో క్రైస్తవ సోదరులు ఉదయం నుండే దివ్య బలి పూజలు నిర్వహించి, ప్రత్యేక ప్రార్థనలు, ఆరాధన గీతాలు ఆలపించి క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. అయా చర్చిలలో ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్‌లు కట్ చేశారు. ఈ కార్యక్రమాలల్లో చర్చి ఫాదర్‌లు దిలీప్ కుమార్, కిషోర్, సిస్టర్స్, ఫాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.









వినియోగదారుల హక్కులు కాపాడాలి

- డీసీఐసీ జిల్లా కన్వీనర్ వింజమూరు సుధాకర్

నవతెలంగాణ-తొర్రూరు

వినియోగదారుల హక్కులను కాపాడాల్సిన అవసరం ఉందని డీసీఐసీ జిల్లా కన్వీనర్ వింజమూరి సుధాకర్ అన్నారు. వినియోగదారుల సమాచార కేంద్రం ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కుల పై డివిజన్ కేంద్రంలోని యతిరాజరావు పార్కులో సోమవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడారు. వినియోగదారుల హక్కులను కాపాడేందుకు 1986లో చట్టం అమలులోకి వచ్చిందన్నారు. ఈ చట్టాన్ని 2019లో మార్పులు చేసి, వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టంగా రూపొందించారన్నారు. వినియోగదారులు రాయితీలు, ఉచిత ప్రకటనలను ఆన్‌లైన్‌లో చూసి మోసపోవద్దన్నారు. ఇలాంటి మోసాలను హ్యాకర్లు గుర్తించి దోచేస్తారని, పాస్‌వర్డులను సులువుగా పెట్టుకోవద్దని, ఓటీపీలను ఇతరులతో పంచు కోవద్దన్నారు. కొనుగోలు చేసిన వస్తువు తయారీ, చిరునామా, గడువు తేదీ, కస్టమర్ కేర్ నంబరు సరి చూసుకోవాలని సూచించారు. డిజిటల్ పేమెంట్, క్యూఆర్ కోడ్, మొబైల్ యాప్ ద్వారా చెల్లింపులు జరిపే ముందు వినియోగదారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులు విత్తనాలు, మందులు కొనేటప్పుడు బోగస్ కంపెనీలపట్ల జాగ్రత్తగా ఉండాలని, తప్పకుండా రశీదు పొందాలని సూచించారు. మోసానికి గురైతే కన్జ్యూమర్ ఫోరంలో ఫిర్యాదు చేసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు జానీ, మైస శ్రీనివాస్, విష్ణువర్ధన్, పట్టాభి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

గార్ల, బయ్యారం మండలాలను ఖమ్మం జిల్లాలో కలపాలి

- టీజేఎస్ రాష్ట్ర నాయకులు రామారావు

నవతెలంగాణ-బయ్యారం

గత ప్రభుత్వం అసంబద్ధంగా నూతనజిల్లాల ఏర్పాటులో భాగంగా దశాబ్దాల కాలంగా ఖమ్మం జిల్లాతో ఒక విశిష్టమైన అనుబంధంతో ఉండే గార్ల, బయ్యారం మండలాలను ఇక్కడి ప్రజల అభిప్రాయాలను సేకరించకుండా నూతన జిల్లాల ఏర్పాటులో మహబూబాబాద్ జిల్లాలో కలిపారని గార్ల, బయ్యారం మండలాలను ఖమ్మం జిల్లాలోనే కలపాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు గిన్నారపు మురళి తారక రామారావు అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం నియోజకవర్గ పరంగా ఇల్లందులోనూ గార్ల, బయ్యారం మండలాలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడినందున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గమైన కొడంగల్ నియోజకవర్గంలోని కొన్ని మండలాలు, వికారాబాద్‌లో కొన్ని మండలాలు, జహీరాబాద్‌లో కొన్ని మండలాలు మహబూబ్‌నగర్‌లో ఉండడాన్ని గమనించిన ముఖ్యమంత్రి కొడంగల్ మండలాన్ని, నియోజకవర్గాన్ని మహబూబ్‌నగర్ జిల్లాలో ఉండే విధంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారని, అదే విధంగా గార్ల, బయ్యారం మండలాలను కూడా ఖమ్మం జిల్లాలో ఉంచే విధంగా ముఖ్యమంత్రి చర్య తీసుకోవాలని తెలంగాణ జన సమితి పార్టీ పక్షాన వారికి విజ్ఞప్తి చేశారు.



భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రంలో సోమవారం భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీని దుంపల రాజయ్య అధ్యక్షతన ఎనుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి తాడబోయిన శ్రీశైలం హాజరై ఇనుగుర్తి నూతన భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులుగా సొప్పరి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శిగా వడ్డేపల్లి కొండయ్య, ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ కోశాధికారి మేకల హరికృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుంపల రాజు, ఉత్తపు శ్రీను, ఎల్లయ్య ఇస్లావత్ శంకర్, నల్లమాస్ యాకన్న, ములుక లక్ష్మణ్, పప్పుల అంజి, సొప్పరి రమేష్, కమటం కృష్ణమూర్తి, నరసింహ, ఉప్పలయ్య, శ్రీను,బిక్షపతి, గిరిబాబు, చందర్, అశోక్, నాగరాజు కార్మికసంఘ నాయకులు పాల్గొన్నారు.



భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

- కాంగ్రెస్ నేత యుగంధర్ రెడ్డి

నవతెలంగాణ-మరిపెడ

భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న ఇండ్ల రుణాలు, ప్రధాన సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిష్కారం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి అన్నారు. సోమవారం అబ్బాయి పాలెం గ్రామంలో భవన నిర్మాణ కార్మికులు యుగంధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా ఆయనను కార్మికులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణం కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, మండల నాయకులు కావేండ్ల వెంకన్న, గ్రామ అధ్యక్ష కార్యదర్శులు జినక సైదులు, జామ్మూర్తి, ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి జినక రామ్మూర్తి, భవన నిర్మాణ కార్మిక సంఘం సీనియర్ నాయకులు సుందర్, సోమయ్య, తీగల యాకన్న, రాములు, రాగం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-గార్ల

సీపీఎస్‌ను రద్దు చేసి, ఓపిఎస్‌ను పునరుద్ధరించి 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గంగావత్ శ్రీనివాస్ నాయక్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. పీఆర్సీ జూలై 1 2023 నుండి అమలు చేయాలని, వెంటనే పీఆర్సీ కమిటీని వేసి జులై 1 నుండి ఐఆర్‌ను ప్రకటించాలని, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, నియామకాలు చేపట్టి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, సీఎం హామీ మేరకు 5570 పిస్‌హెచ్‌యం పోస్టులను వెంటనే మంజూరు చేస్తూ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలని, భాషా పండితులు, పీఈటీలకు పదోన్నతులు కల్పించి, 2003 డిఎస్సీ వారికి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, జాతీయ నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని కోరారు.

అదనపు ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి

- సీపీఎం కందునూరి శ్రీనివాస్ మండల కార్యదర్శి

నవతెలంగాణ-గార్ల



మండలంలో ఉన్న ఇరవై గ్రామ పంచాయతీలలో ఉన్న ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఆధార్ కేంద్రాలను ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ నెల 28 నుండి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించనున్న ప్రజాపాలనలో భాగంగా ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు గ్రామ సభలు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అందించడానికి శ్రీకారం చుట్టనున్న నేపథ్యంలో అధార్ కార్డులు తప్పనిసరిగా ఉండాలని ప్రభుత్వం గైడ్ లైన్స్ ఇచ్చిన తరుణంలో అదనంగా ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. మండలంలో ఉన్న వివిధ గ్రామాలలో వేలాది మంది ప్రజలకు గతంలో తీసుకున్న ఆధార్ కార్డులు ఉమ్మడి ఖమ్మం జిల్లా అడ్రసు పేరుతో ఉన్నాయని దీంతో ప్రస్తుతం ఉన్న జిల్లా అడ్రసులు మార్చుకోవడం, మరికొంత మందికి ఆధార్ కార్డులు అప్ డేట్‌లు లేకపోవడం తదితర సమస్యల కొరకు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అదనంగా ఆధార్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

భక్తులతో సందడిగా సోమన్న ఆలయం

నవతెలంగాణ-పాలకుర్తి



మండల కేంద్రంలో శ్రీ శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి ఆలయం భక్తులతో సందడిగా మారింది. సోమవారం సెలవు దినం కావడంతో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో బి.లక్ష్మిప్రసన్న పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

మానవ హక్కులను మసి చేసిన మనుస్మృతి





- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డెల రామ్మూర్తి

నవతెలంగాణ-మహబూబాబాద్

మానవ హక్కులను మనుస్మృతి గ్రంథాలు మసీ చేశాయని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డెల రామ్మూర్తి విమర్శించారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు మనుస్మృతి ప్రతులు దగ్ధం చేసి కులవక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి మాట్లాడుతూ మెజారిటీ ప్రజలకు మానవ హక్కులను మృగ్యం చేసేది మనుస్మృతి మానవ హక్కుల కోసం జీవితాంతం పోరాడిన బాబాసాహెబ్ అంబేద్కర్ తన ఉద్యమ తొలి నాళ్లలోనే మనుస్మృతిని బహిరంగంగా తగలబెట్టాడన్నారు. 1927 డిసెంబర్ 25న అంటే 96 ఏళ్ల క్రితం మహద్ చెరువు పోరాటం సందర్భంగా దాన్ని దహనం చేశారన్నారు. మహద్ చెరువులోని నీటిపై దళితులకు కూడా హక్కు ఉందని చాటడానికి జరిగిన పోరాటమని మహర్లు, చంబర్లు, మాంగులతో పాటు వేలాది మందితో కలిసి అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని రామ్మూర్తి అన్నారు. స్వాతంత్రం అనంతరం అధికారంలో వచ్చినా భారత పాలకులు విస్పష్టమై ప్రజాతంత్ర, లౌకిక, సోషలిస్టు, రాజ్యాంగం రూపొందించబడి ఉన్నా తమ వర్గ ప్రయోజనాల కోసం రాజ్యాంగాన్ని అమలు చేయడంలో జరిగిన వైఫల్యాలే మనువాదులు పుంజు కోవడానికి దోహదం చేశాయనడంలో తప్పులేదన్నారు. ఇప్పటికే కాంగ్రెస్‌తో సహా బూర్జువా, లౌకిక పార్టీలు రోజురోజుకీ బలపడుతున్న హిందుత్వ శక్తులను తుద ముట్టించడానికంటే బీజేపీని రాజకీయంగా ఎన్నికలలో ఓడిస్తేనే సరిపోతుందని రామ్మూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు మందుల మహేందర్, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు బోడ లక్ష్మణ్ నాయక్, వడ్డెర సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గుంజే హనుమంతు, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి చీపిరి యాకయ్య, చేపూరి గణేష్, నాగేల్లి సురేష్, మహంకాళి యాకన్న, మరికంటి వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సిద్ధాంతాలను తిప్పి కొట్టండి : కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి డొనుక దుర్గయ్య

తొర్రూరు : మను రాసిన మనుధర్మ శాస్త్రాన్ని అనుసరిస్తూ రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే దిశగా కొనసాగుతున్న బీజేపి మనువాద సిద్ధాంతాలను ఎండగట్టాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డోనుక దుర్గయ్య పిలుపు నిచ్చారు. సోమవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహం ముందు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో మను రాసిన (మనుస్మృతి) మనుధర్మశాస్త్ర పుస్తకాన్ని దగ్ధం చేశారు. ఈ సందర్భంగా దర్గయ్య మాట్లాడుతూ కుల, మత, లింగ బేధాలు లేకుండా అందరికీ సమానత్వం ఉండాలనే లక్ష్యంతో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి భారతదేశానికి అందిస్తే మతతత్వ బీజేపీ మను రాసిన మనుధర్మ శాస్త్రాన్ని అవలంభిస్తూ రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే దిశగా కొనసాగే కుట్రలను ప్రజాస్వామికవాదులు, అంబేద్కర్ వాదులు, ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. మనుస్మృతిలో రాసిన విధానాలు మహిళ ఎప్పుడు చదువు కోకూడదని వంటింటికే పరిమితం కావాలని మనుస్మృతి రాసిన మనుధర్మ శాస్త్రం అనే పుస్తకాన్ని అనుసరిస్తూ మహిళలను కించపరుస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని తిప్పి కొట్టాలని కోరారు. పేద, బడుగు, బలహీన వర్గాల కోసం బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచిస్తే రాజ్యాంగాన్ని మార్చే దిశలో మతతత్వ బీజేపి పార్టీ ఉందని, ప్రతీ ఒక్కరు ఈ విషయాన్ని పసిగట్టి బీజేపీ కుట్రలను తిప్పి కొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు మంగళపల్లి బిక్షపతి, డొనుక శ్రీరాములు, డి. మహేందర్, సుదిన్, గూడెల్లి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు







- క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం పట్టణ కేంద్రంలోని పలు కాలనీల్లోని సోమవారం ప్రార్థన మందిరంలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు పిల్లి కుమారస్వామి ఆధ్వర్యంలో మహబూబాబాద్ నియోజవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవ సోదరులందరినీ ఆ ప్రభువు ఎల్లవేళలా ఆరోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలిగి ఉండాలని, ఆ దేవుని కృప క్రైస్తవ మత సోదరీ సోదరీమణులపైన చూపించాలని ఆయన ఆ యేసు ప్రభువును కోరారు.

ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు అల్లం నాగేశ్వర్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ బండారు వెంకన్న, సీనియర్ నాయకులు బండారు దయాకర్, సర్పంచ్ బట్టు శ్రీనివాస్, పట్టణాధ్యక్షులు రావుల మురళీ, వసంతరావు, తరాల సుధాకర్, ఎండీ అయుబ్ ఖాన్, చిలువేరు సమ్మయ గౌడ్, దమరకొండ ప్రవీణ్, ఎండీ నవాజ్, కమల్, శంకర్, బాధ్య, చిట్లా సంపత్, మహేష్, వీరేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు అల్లం గణేష్, మండలాధ్యక్షులు గొల్లపల్లి మహేందర్, బడవత్ సుమన్, ఎండీ రియాజ్, పని, సమీర్, యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు జీవితం ఆదర్శప్రాయం : ఎమ్మెల్యే రామచంద్రు నాయక్

చిన్నగూడూరు : విశ్వ మానవ సౌభ్రాత్రానికి ప్రతీకగా అవతరించిన క్రీస్తు జీవితం అందరికీ ఆదర్శప్రాయమని డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ అన్నారు. సోమవారం మండలంలోని విస్సంపల్లి, చిన్నగూడూరు, జయ్యారం గ్రామాలలోని చర్చిలలో క్రిస్మస్ వేడుకల్లో హాజరై కేక్‌కట్ చేసి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముందుగా క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు.

క్రీస్తు మార్గాన్ని అనుసరించి సమాజ అభివృద్ధి కోసం అందరూ పాటుపడాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి నివాసానికి చేరుకొని మర్యాద పూర్వకంగా ఆయనను కలిశారు. ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం మొదటి సారిగా మండలానికి రావడంతో మండలంలోని ముఖ్య నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఏ సమస్యలు ఉన్న నాకు చెప్పాలని వెంటనే పరిష్కరిస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్, జిల్లా కార్యదర్శి కృష్ణారెడ్డి, మండలాధ్యక్షులు బిక్కు నాయక్, వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు రాజేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నగేష్ గౌడ్, వెంకన్న, యూత్ మండలాధ్యక్షులు వెంకన్న, కిరణ్, ఉపేందర్, మోహన్, జీవన్, ఆదాం కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

బయ్యారం : మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని చర్చిల్లో పాస్టర్ల ఆధ్వర్యంలో చిన్నారులు ఏసుక్రీస్తు జననం, మరణం పై నృత్యరూపకం ప్రదర్శించారు. చర్చిలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

వైభవంగా అయ్యప్ప స్వామి దీక్ష





నవతెలంగాణ-రఘునాథపల్లి

ప్రతీఒక్కరూ సేవా కార్యక్రమంలో భాగస్వాములుకావాలని జెడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు బొల్లం అజయ్ మణికంఠ అన్నారు. సోమవారం రఘునాథపల్లి మండల కేంద్రంలో స్థానిక మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు బొల్లం పద్మ స్వగృహంలో సోమవారం అత్యంత వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రజలకు మహా అన్నదానం నిర్వహించారు. మణికంఠ పాల్గొని మాట్లాడుతూ శ్రీ హర హర పుణ్యక్షేత్రం అయ్యప్ప స్వామి దర్శించుకోవడం మహాపుణ్యమని ప్రతీ సంవత్సరం అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల అయ్యప్ప స్వాములు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.అర్చకులు శ్రీనివాస్ శర్మ నేపథ్యంలో గురుస్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు బొల్లం పద్మ, కుటుంబ సభ్యులు బొల్లం రంజిత్, బొల్లం రాజీవ్ పాల్గొన్నారు.

స్వామి దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి : బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి

మరిపెడ : శబరిమలై అయ్యప్ప స్వామి సన్నిధానానికి తరలివెళ్లే అయ్యప్ప మాలదారులకు ఆదివారం మరిపెడ మండలం పురుషోత్తమాయ గూడె గ్రామంలోని అభయాంజనేయస్వామి ఆలయంలో అత్యంత వైభవంగా ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్పమాల ధరించి 41 రోజుల పాటు అత్యంత కఠిన దీక్షలు చేపట్టి ప్రతీ రోజు పూజలు నిర్వహించిన అయ్యప్పలు స్వామియే శరణం అయ్యప్ప అంటూ శరణఘోష చేస్తూ భక్తి పారవశ్యం నడుమ వైభవంగా ఇరుముడి కార్యక్రమాన్ని కొనసాగించారు. గురుస్వామి, ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ఇరుముడులు కట్టారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి, పురుషోత్తమాయగూడెం సర్పంచ్ నూకల అభినవ్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఇరుముడుల సందర్భంగా ఆలయంలో అయ్యప్పలకు, భక్తులకు అల్పాహారం, అన్నదానం (భిక్ష) కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.మాలాధారణ ఇరుముడి ధరించిన మరిపెడ మండలం పిఎస్ గూడెం మాజీ సర్పంచ్ పటేల్ దుర్గయ్య, శ్యాం, శ్రీనివాస్ రెడ్డి బాల్ని ధర్మారం ఉప సర్పంచ్ గట్టికొప్పుల శ్రీనివాస్ రెడ్డి, మైసయ్య తదితర స్వాములకు భక్తులు, బంధు మిత్రులు పూలమాలలు వేసి పాదాభివందనం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. దీంతో అయ్యప్ప నామస్మరణతో ఆలయం మారుమ్రోగింది. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా నూకల నరేష్‌రెడ్డి, అభినవ్‌రెడ్డిలు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ భక్తిభావాన్ని పెంపొందించుకుని ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలన్నారు. భక్తిభావంతోనే మానసిక ప్రశాంత లభిస్తుందని తెలిపారు. స్వామి దయతో పాడి పంటలు సంమృద్ధిగా పండాలని, ప్రజలు సుభిక్షంగా ఉండి సుఖ సంతోషాలతో జీవించాలనిఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బాల్ని ధర్మారం సర్పంచ్ దార ఆనందర్, మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కొప్పెర శ్రీనివాస్, ప్రతాపరెడ్డి, గోళ్ల సూరయ్య, ఉపేందర్రెడ్డి, కుమ్మరికుంట్ల శ్రీనివాస్, సత్యం, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని రెండు గేదెలు మృతి

నవతెలంగాణ-పెద్దవంగర



గుర్తుతెలియని వాహనం ఢీకొని రెండు గేదెలు మృతి చెందిన సంఘటన మోత్య సమీపంలో సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం సూర్యపేట జిల్లా, తిరుమలగిరి మండలం, జలాలపురం గ్రామానికి చెందిన ఎర్రబెల్లి ఎల్లయ్యకు చెందిన రెండు గేదెలు నిన్న సాయంత్రం మేతకు వెళ్లి తిరిగి రాలేదు. చుట్టూ ప్రాంతాల్లో ఎక్కడా వెతికినా ఆచూకీ లభించలేదు. ఆ గేదెలు తెల్లవారుజామున మండల పరిధిలోని మోత్య తండా సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. ఎర్రబెల్లి ఎల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నూతన టెంట్ హౌస్ ప్రారంభం

నవతెలంగాణ-బయ్యారం



మండలంలోని రామచంద్రపురం గ్రామ పంచాయతీలో చింత నారాయణ టెంట్ హౌస్‌ను పీఏసీఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బానోతు మోహన్ జీ, భూక్య ప్రవీణ్ నాయక్, ఉప సర్పంచ్ తోట్టి కరుణ రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ గుగులోతు మంగీలాల్ నాయక్, బోయిన లింగయ్య, ఇరుప శ్రీను, మాలోతు వాచ్య, బుర్ర సతీష్, బిజ్జా రామచంద్రయ్య, ఇస్లావత్ వీరన్న, ఏల్పుల భద్రయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

కరోనా పట్ల అప్రమత్తంగా ఉండాలి : డీఎంహెచ్ఓ



నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ లో కొత్త వేరియంట్ కనిపించక పోయినా రోజురోజుకు కరోనా కేసులు మాత్రం పెరుగుతున్నాయని జిల్లాలో ఇప్పటి వరకు 5 యాక్టివ్ కేసులు నమోదు అయ్యాయని కావున జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ అన్నారు సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... వివిధ ప్రాంతాల్లో నమోదవుతున్న కరోనా కేసుల దృశ్య ప్రజలు ఆందోళన చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కరోనా లక్షణాలైనా జలుబు, జ్వరం ఆయాసం ఉంటే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి పరీక్ష చేయించుకోవాలని సూచించారు. అవసరమైన వారికి మందులు పరీక్షకిట్లు అన్ని ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఆర్టిపిసిఆర్ పరీక్షలు జిల్లా ఆసుపత్రి లో చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ విధిగా మాస్కు ధరించాలని. భౌతిక దూరం పాటించాలని పాటించాలన్నారు. దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు చేతులు అడ్డు పెట్టుకోవాలని, చేతులను శానిటైజర్, సబ్బుతో శుభ్రం చేసుకోవాలని సూచించారు. కరోనా నివారణకు జిల్లాలోని ఆరోగ్య సిబ్బందిని , పిఓ లను వైద్య అధికారులను అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. ఆశాలు, ఏఎన్ఎంలు ఇంటింటికి తిరిగి లక్షణాలున్న వారిని గుర్తించి కరోనా టెస్ట్ చేయడం, వారికి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఆస్పత్రిలో కరోనా వార్డు, ఆక్సిజన్ సిలిండర్ , వెంటిలేటర్, ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

గుర్తింపు సంఘం ఎన్నికలకు సర్వం సిద్ధం

- 11 ఏరియాలు.. 84 పోలింగ్ కేంద్రాలు
- ఓటు హక్కు వినియోగించుకోనున్న 40వేల మంది కార్మికులు
- పోటీలో మొత్తం 13 కార్మిక సంఘాలు
- 6జిల్లాల వ్యాప్తంగా ఎన్నికలపై శిక్షణ పొందిన ఉద్యోగులు

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

సింగరేణి సంస్థ లో గుర్తింపు సంఘం ఎన్నికల కోసం సర్వం సిద్ధమైంది. ఈ నెల 27 బుధవారం రోజున కేంద్ర కార్మిక శాఖ ఆధ్వర్యం లో రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఈ ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం అన్ని ఏరియాల్లో 39,773 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. సింగరేణిలో మొట్టమొదటి సారిగా 09.09.1998న, చివరగా 05.10.2017న గుర్తింపు ఎన్నికలు జరిగాయి. ఇప్పుడు ఏడో దఫా జరుగుతున్న గుర్తింపు ఎన్నికల ప్రక్రియలో మొత్తం 13 యూనియన్లు ఎన్నికల్లో పోటీ పడుతున్నాయి. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. కేంద్ర కార్మిక శాఖ గుర్తించిన విధంగా కంపెనీలోని 11 ఏరియాలలో 84 పోలింగు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ ఎన్నికలు సాధారణ ఎన్నికల పద్ధతి లోనే నిర్వహించటం జరుగుతుంది కనుక పోలింగ్ సిబ్బందిని, పోలీస్ సిబ్బందిని, కౌంటింగ్ సిబ్బందిని ఆరు జిల్లాల కలెక్టర్ల కార్యాలయం వారు ప్రతిపాదించిన రెవెన్యూ,ఇతర ప్రభుత్వ శాఖల నుండి నియమించటం జరిగింది. ఈ నెల 23 న పోలింగ్ సిబ్బందికి, కౌంటింగ్ సిబ్బందికి కొత్తగూడెం, రామగుండం, మందమర్రి, భూపాలపల్లి లలో (రీజియన్ ల వారీగా) శిక్షణ తరగతులు నిర్వహించటం జరిగింది. ఈ శిక్షణా తరగతులను ఆయా జిల్లాలకు సంబంధించిన ఆర్.డి.ఓ. స్థాయి అధికారి, కేంద్ర కార్మిక శాఖ నుండి రీజినల్ లేబర్ కమిషనర్ (సెంట్రల్), అసిస్టెంట్ లేబర్ కమిషనర్ (సెంట్రల్), (అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు) మరియు లేబర్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారి (సెంట్రల్) నిర్వహించారు. రేపటి ఎన్నికలను నిర్వహించేందుకు వీలుగా కేంద్ర కార్మిక శాఖకు సంబంధించిన అధికారులు మొత్తం ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఇక ఆయా జిల్లా కలెక్టర్లు నియమించిన ఆర్.డి.ఒ స్థాయి అధికారులు, తహసీల్దారులు, తగినంత పోలీస్ సిబ్బంది కూడా కంపెనీ వ్యాప్తంగా ఆరు జిల్లాలలో జరుగుచున్న కార్మిక సంఘాల ఎన్నికలు సాఫీగా జరిగేలా చూసేందుకు సంసిద్ధంగా ఉన్నారు. సింగరేణి యాజమాన్యం అందరినీ సమన్వయం చేసుకుంటూ గుర్తింపు ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏరియాలలో ఏర్పాట్లను పూర్తి చేసింది. అన్ని పోలింగ్ కేంద్రాలలోను బుధవారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించే ఈ ఎన్నికలలో ఎన్ సి డబ్ల్యూ ఏ ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రతి ఓటరు / ఉద్యోగి విధిగా తమ గుర్తింపు కార్డును (ఐడేంటిటీ %--% శాశ్వత/తాత్కాలిక) వెంట తీసుకొని ఓటు హక్కు వినియోగించుకోవాలి. గతంలో 6 దఫాలుగా ఎన్నికలు నిర్వహించిన విధంగానే ఈసారి కూడా శాంతియుత ,సుహృద్భావ వాతావరణంలో నిర్వహించటానికి గాను కార్మికులు, కార్మిక సంఘాలు, అధికారులు, ప్రభుత్వం పంపిన కేంద్ర కార్మిక శాఖ అధికారులు, రెవెన్యూ, పోలీస్ , ఇతర శాఖల అందరూ సహకరించవలసినదిగా యాజమాన్యం కోరుతుంది.

ఏరియాలవారీగా పోలింగ్ కేంద్రాలు...

1. కార్పొరేట్ ఏరియా సింగరేణి భవన్, హైదరాబాద్ -1
2. కొత్తగూడెం (రుద్రంపూర్) ఏరియా -6
3. ఇల్లందు ఏరియా -3
4. మణుగూరు ఏరియా-7
5. రామగుండం ఏరియా - 1-11
6. రామగుండం ఏరియా - 2-06
7. రామగుండం ఏరియా-3 (అడ్రియాల కలుపుకుని) 06,
8. భూపాలపల్లి ఏరియా 09,
9. బెల్లంపల్లి ఏరియా -5,
10. మందమర్రి ఏరియా-11,
11. శ్రీరాంపూర్ ఏరియా-15

మొత్తం 84 పోలింగ్ కేంద్రాలు



సింగరేణి ఎన్నికల్లో ఐఎన్టీయూసీని గెలిపించండి : మంత్రి దుద్దిళ్ల

నవతెలంగాణ-మల్హర్‌రావు

సింగరేణి ఎన్నికల్లో కాంగ్రెస్ అనుబంధ ఐఎన్టీయుసిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర ఐటి,పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. ఎన్నికల్లో భాగంగా ఓసీపీ2 బొగ్గుగనుల్లో సోమవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. కార్మికుల సొంతింటి కల ఇన్కమ్‌టాక్స్ రద్దు, వారసత్వ ఉద్యోగాల కొనసాగింపు కోసం సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్టీయూసీ గడియారం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. సింగరేణి కార్మికుల సొంత ఇంటి కలను నిజం చేస్తామని, నూతన అండర్ గ్రౌండ్ బొగ్గుగనులను ఏర్పాటు చేస్తామని, డిపెండెంట్ కార్మికులకు డబ్బులు ఖర్చు కాకుండా ఉద్యోగాలు వచ్చే విధంగా కృషి చేస్తామని, కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిస్కారానికి హైపవర్ కమిటీని గెలిపించాలన్నారు. ఎల్లవేళలా సింగరేణి కార్మికులకు అండగా ఉంటానని భరోసాను ఇచ్చారు.



ప్రభుత్వం అండగా ఉంటుంది : ఎమ్మెల్యే సత్తన్న

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

రేపు జరగబోయే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టియుసి)ని గెలిపిస్తే కార్మిక సంఘానికి, కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమవారం భూపాలపల్లి ఏరియాలోని ఏరియా వర్క్ షాప్, కేటికే -5 గని, ఏరియా ఆసుపత్రి లలో సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల ప్రచారం నేపథ్యంలో ఐఎన్‌టియుసి ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లకు ఆయన హాజరై ప్రసంగించారు. అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఆదరించిన విధంగా సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలలో కూడా అనుబంధ కార్మిక సంఘం ఐఎన్టియుసిని గడియారం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కార్మికులను, ఉద్యోగులను కోరారు. తద్వారా కార్మిక సమస్యల పరిష్కారం సులువుగా జరుగుతుందని, మేనిఫెస్టోలోని అంశాలను సులభతరంగా అమలు చేసుకోవచ్చని సూచించారు.

చర్చిలో క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని రాపల్లికోట, బెగ్లూర్ యేసు ప్రేమించుచున్నాడు ప్రార్థనా మందిరాలలో పాస్టర్స్ జోసఫ్, ప్రకాష్, సురేష్ ఆధ్వర్యంలో సోమవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవులకు సంధించిన క్రిస్మస్ గిఫ్టులు పంపిణీ చేశారు. గిఫ్ట్ ప్యాక్‌లు అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. సూరారం ఎంపీటీసీ మడక తిరుమలప్రతాప్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ తిరుపతి, చర్చి సంఘ సభ్యులు, వివిధ ప్రాంతాల నుండి విశ్వాసులు సభ్యులు జీసస్ లవ్స్ ప్రేయర్ టీం సభ్యులు పాల్గొని సంతోషాన్ని వ్యక్త పరిచారు. అదేవిధంగా మహదేవపూర్ పెద్దంపేట, సూరారం, ఎడపల్లి అన్నారం, కాళేశ్వరం, కుదురుపల్లి, కుదురుపల్లి, ఎనకపల్లి అంబటిపల్లి, బొమ్మపూర్ ఎస్సీ కాలనీలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఎంపీపీ రాణి, జెడ్పీటీసీ గుడాల అరుణ, స్థానిక సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన గ్రామ సర్పంచ్ వార్డు సభ్యులు, మండల అధికారులు జిల్లా అధికారులు, రాష్ట్ర ముఖ్యమంత్రికి వారు ధన్యవాదాలు తెలిపి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలోని వివిధ చర్చిలలో సోమవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కర్కాపల్లి చర్చిలో సర్పంచ్ పోట్ల నగేష్ హాజరై వేడుకల్లో పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు



నవతెలంగాణ-మహాదేవపూర్

మంథని పట్టణంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా ఎరుకలగూడెం, రామగిరి మండలం నాగేపల్లిలో సోమవారం క్రిస్మస్ వేడుకల్లో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొని క్రిస్టియన్ సోదరులతో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఏసు శాంతి మార్గం చూపిన మహనీయుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు. అనంతరం క్రైస్తవ సోదరులకు దుస్తులు పంపిణీ చేశారు.

మల్హర్‌రావు మండల పరిధిలో క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని తాడిచెర్ల, పెద్దతూండ్ల, కొయ్యూర్ గ్రామాల్లోని ప్రార్థన మందిరాల్లో క్రైస్తవ సోదరులు ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు, సింగిల్ విండో డైరెక్టర్ ఇప్ప మొండయ్య హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అనంతరం ఎంపీపీని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు,క్రైస్తవులు పాల్గొన్నారు.

మేడారం జాతర పనుల్లో వేగం పెంచాలి



- రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి సీతక్క

నవతెలంగాణ -తాడ్వాయి

మేడారం జాతర పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి సంస్థ, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. సోమవారం తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ వన దేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఎండోమెంట్ అధికారులు, పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో పూజారులు ఘనంగా స్వాగతం పలికారు. మనదేవతలకు ఇష్టమైన పసుపు కుంకుమ చీరే సారా సమర్పించి మొక్కులు చెల్లించారు. ముందుగా గోవిందరావుపేట మండలంలోని పస్రా వద్ద గుండ్లవాగు బ్రిడ్జిని, దయ్యలవాగు సమీపంలో ఉన్న రోడ్డును, చింతల్ క్రాస్ వద్ద రోడ్డును పార్కింగ్ స్థలాలను, ఊరట్టం బ్రిడ్జినిబ వాహనాల పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. చిలుకల గుట్ట మరియు వీఐపీ, వీవిఐపి పార్కింగ్‌లను, బస్ స్టాండ ను పరిశీలించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. ఈసారి జాతరలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్టు తెలిపారు. ఎస్పీ గౌస్ ఆలం, ఐటీడీఏ పీఓ అంకిత్, జిల్లా అదనపు కలెక్టర్(లోకల్ బాడీస్) పి శ్రీజ, డీపీఓ వెంకయ్య, డీఎస్పీ రవీందర్, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్‌గౌడ్, కిసాన్ సెల్ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్, సీనియర్ నాయకుడు అర్రెం లచ్చు పటేల్, సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ముజాఫర్ హుస్సేన్, ముత్తినేని లక్ష్మయ్య, యూత్ అధ్యక్షులు కోడి సతీష్, శనిగరపు చిరంజీవి, పల్నాటి సత్యం, తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు నిత్యం అండగా ఉంటా : మంత్రి

నవతెలంగాణ-ఏటూర్‌నాగారం ఐటీడీఏ

ప్రజలకు ఎప్పటికీ అండగా ఉంటానని మంత్రి సీతక్క తెలిపారు. సోమవారం సీతక్క ఏటూరునాగారం చేరుకున్నా రు. అనంతరం క్రాస్ రోడ్ ప్రాంతంలో అభిమా నులు చేరుకోవడంతో సీతక్క వాహనం దిగి అందర్నీ పలకరించారు. ఒక అభిమాని ఎద్దులపై చేతి గుర్తులు వేసి పార్టీ జెండాలతో ఎడ్ల బండిని అలంకరింపజేసి పార్టీ అభిమానాన్ని చాటుకోవ డంతో సీతక్క ఎడ్ల బండి ఎక్కి అందరికీ అభివాదం చేశారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించినందుకు ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలోని మారుమూల గ్రామంలో సైతం సమ స్యలపై దృష్టి పెట్టి పరిష్కరిస్తానని అన్నారు. ప్రజలు నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు. అయితే అనివార్య కారణాలవల్ల నేను ఈరోజు అందర్నీ కలవలేక పోతున్నానని మరొక మారు సమావేశం ఏర్పాటు చేసి నాయకులు కార్యకర్తలు అందరిని పలకరిస్తానని ఎవరు నిరాశ పడవద్దనిసీతక్క తెలిపారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

మండల కేంద్రం లోని జిసిసి సెల్ఫ్ డిపో దగ్గర నుండి రామాల యం వరకు సిసి రోడ్డు నిర్మాణం కోసం మంత్రి సీతక్క కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. కాగా డబల్ రోడ్డు నిర్మించడానికి గాను 50 లక్షల రు నిధులు ఉండగా రోడ్డు నిర్మాణం నాణ్యతగా చేపట్టాలని సీతక్క తెలిపారు సీతక్కవెంట పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున చేరి సీతక్కకు మిఠాయిలు తినిపించారు. శాలువాలు కప్పి సన్మానం చేశారు.



చదువుకు పేదరికం అడ్డుకాదు

నవతెలంగాణ-ములుగు


మేడారం సమ్మక్క సారలమ్మ జాతర పనుల పరిశీలించడానికి వెళ్తున్న పంచాయితీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్కకి హైదరాబాద్ మనికొండ కు చెందిన ప్రభుత్వ పాఠశాల 10 వ తరగతి విద్యార్థులు జై సీతక్క సమ్మక్క సారక్క మన అక్క సీతక్క అని కేరింతలు వేస్తూ ఉండటంతో ఆ నినాదాలు విన్న మంత్రి సీతక్క బస్‌లో వెళ్తున్న విద్యార్థులను ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ నేను పేద ఇంటి ఆడ బిడ్డను పేద కుటుంబంలో పుట్టిన నేను ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకోవడం జరిగిందని పేదరికం చదువుకు అడ్డు కాదు మీ తల్లీ తండ్రులు మీపైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా మంచి చదువులు చదువుకోవాలని విద్యార్థులకు సూచనలు చేశారు.





మేడారంలో మొక్కులు చెల్లించుకుంటున్న సీతక్క

రహదారుల మరమ్మత్తులు పూర్తి చేయాలి : మంత్రి సీతక్క



నవతెలంగాణ-గోవిందరావుపేట

మేడారం వెళ్లే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రహదారులను వెంటనే మరమ్మతులు పూర్తి చేయాలని పంచాయతీరాజ్ గ్రామీణ అభివద్ధి మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం మండలంలోని 163 వ జాతీయ రహదారి గుండ్ల వాగు వంతెన దెబ్బతిన్న ప్రాంతాలను మరియు పసర టు మేడారం వర్షాలకు దెబ్బతిన్న ఆర్ఎంపి రహదారిని పరిశీలించి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ గుండ్ల వాగు దెబ్బతిన్న భాగాలను వెంటనే పూర్తి చేయాలని మేడారం జాతర వాహనాల రాకపోకల దష్ట్యా ఎలాంటి అంతరాయం కలవకుండా చూడాల్సిన అవసరం ఉందని అధికారులు గుర్తించాలని అన్నారు. ఎత్తైన వంతెన చివరి భాగాల్లో దెబ్బతిన్న ప్రాంతాలను ప్రమాదాలకు తావు లేకుండా నిర్మాణాలు పూర్తి చేయాలని అన్నారు. అనంతరం పసర నుండి మేడారం వెళ్లే రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో ఉన్న రహదారిని ఇటీవల వర్షాలకు కొట్టుకుపోయిన ప్రాంతాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. సంబంధిత అధికారులకు మరియు గుత్తేదారుతో వెంటనే ఫోన్ ద్వారా సంభాషించి పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. జాతర రాకపోకలకు ఎక్కడ కూడా చిన్న అంతరాయం కూడా లేకుండా చూడాలని అన్నారు. సుమారు పది సంవత్సరముల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్వహిస్తున్న మేడారం జాతరను అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం , డి.ఎస్.పి రవీందర్, ఇతర శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీతక్కను కలిసిన కొడంగల్ ప్రజలు

మండల పర్యటనలో ఉన్న మంత్రి సీతక్కని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గమైన కొడంగల్ కు చెందిన ప్రజలు కలిసి పరిచయం చేసుకొని సెల్ఫీలు దిగారు. ఈ సందర్భంగా కొడంగల్ ప్రజలు మాట్లాడుతూ మేడారం వెళుతున్న క్రమంలో సీతక్క కనిపించిందని ఎప్పటినుండో సీతక్కను చూడాలి కలవాలి అని అనుకుంటుండే వారమని ఆ సమ్మక్క తల్లి దయవల్ల మా చిరకాల వాంఛ నెరవేరిందని సీతక్క కనిపించడం మాట్లాడడం ఫోటోలు దిగడం సాక్షాత్తు సమ్మక్క తల్లి కనిపించినంత ఆనందంగా ఉందని అన్నారు.





క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి దనసరి సీతక్క

నవతెలంగాణ -ములుగు

క్రిస్మస్ పండగను పురస్కరించుకుని జిల్లాలోని తాడ్వాయి మండలంలోని నార్లపూర్,ఏటూరునాగారం మండల కేంద్రంలో, చిన్నబోయిన పల్లి గ్రామంలో మంగపేట మండలం లోని కమలపూర్ గ్రామాలలో క్రిస్మస్ వేడుకలకు పంచాయితీ రాజ్ స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క హాజరై శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో మతసామరస్యాన్ని కాపాడుతుందని క్రైస్తవ సమాజం విద్య, వైద్య రంగాల్లో చేస్తున్న కృషిని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవులకు రక్షణ కల్పిస్తుందని, ప్రజల మధ్య శాంతి, ఐక్యత నెలకొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ తో పాటు రాష్ట్ర, జిల్లా, బ్లాక్ మండల అధ్యక్షులు, అనుబంధ సంఘాల జిల్లా మండల గ్రామ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలి : మంత్రి సీతక్క

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

రాష్ట్రమంతా పాడి పంటలతో ఎప్పటికీ సస్యశ్యామలంగా ఉండాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు. మండల కేంద్రంలో సోమవారం క్రాస్ రోడ్ ప్రాంతంలోని లివింగ్ గార్డ్ చర్చ్ తోపాటు సిఎస్ఐ చర్చలలో జరుగుతున్న క్రిస్మస్ వేడుకల్లో సీతక్క పాల్గొని ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి సంవత్సరం క్రిస్మస్ వేడుకల్లో నేను పాల్గొంటూనే ఉన్నానని ఈ సంవత్సరం కూడా అదే ఆనవాయితీని పాటించినట్టు తెలిపారు. లోక కళ్యాణం కోసం చర్చి ఫాదర్‌లు ప్రార్ధనలు చేయాలని తెలిపారు. అనంతరం రెండు చర్చిలలో చర్చికి 100చొప్పున పేదవారికి చలి దుప్పట్లను పంపిణీ చేశారు. చిన్నారులకు బిస్కెట్ ప్యాకెట్లను అందించారు. అనంతరం చర్చి పాస్టర్లు అభిమానులు సీతక్కను సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి ఇరుసవడ్ల వెంకన్న, ఏటూర్ నాగారం మండల అధ్యక్షులు రఘు,కన్నాయిగూడెం మండల అధ్యక్షుడు అప్సర్ పాషా, పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు అయ్యోబ్ ఖాన్, నాయకులు సప్పిడి రాము, వావిలాల్ ఎల్లయ్య. బాలరాజు, వావిలాల నరసింహారావు దేవులపల్లి విజయ్ కుమార్, ఖలీల్, దితరులు పాల్గొన్నారు.



క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం ఐబీ రోడ్డు లొని చర్చిలో క్రిస్మస్ వేడుకలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విభాగం వైస్ చైర్మన్ దూడపాక శంకర్, మండల అధ్యక్షులు రేపాక రాజేందర్, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి చోట మియా, మత్స్యశాఖ చైర్మన్ మునగాల రమేష్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎల్ల స్వామి, మండల సీనియర్ నాయకులు వడ్లకొండ నారాయణ గౌడ్, తాళ్ల పెల్లి భాస్కర్ రావు, గుజ్జ గంగాధర్ రావు, లక్ష్మారెడ్డి,మామిడి నరసింహస్వామి, పెండ్యాల సాంబయ్య, బుర్ర రాజగోపాల్, హనుమంతు, దూడపాక దుర్గయ్య, దూడపాక పున్నం,గ్రామ కమిటీ అధ్యక్షులు ఓరుగంటి కష్ణ, వార్డు సభ్యులు మండ అశోక్, గంధం ఓధాకర్, యూత్ నాయకులు మాదాసు వరుణ్ గౌడ్, కార్తీక్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణికార్మికుల సొంతింటి కల నెరువేస్తాం : మంత్రి దుద్దిళ్ల

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

సింగరేణి కార్మికుల సొంతింటి కల నెరవేరుస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. రామగిరి మండలం ఆర్‌జీ-3 పరిధిలోని ఎఎల్‌పీ, ఒసిపి-1, ఒసిపి-2 బొగ్గుగనుల్లో కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం ఐఎన్‌టీయూసీ తరపున మంత్రి శ్రీధర్ బాబు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఐఎన్‌టీయూసీని గెలిపించాలని కోరారు. సింగరేణి ప్రైవేటీకరణను కాంగ్రెస్ పార్టీయే అడ్డుకుందన్నారు. సింగరేణిలో నూతన అండర్ గ్రౌండ్ బొగ్గు గనులను ఏర్పాటు చేసి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా డిపెండెంట్ కార్మికులకు ఉద్యోగాలు వచ్చే విధంగా కృషి చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు హామీ నిచ్చారు.





వైభవంగా మల్లికార్జున స్వామి జాతర..పోటెత్తిన భక్తజనం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండలంలోని బెగ్లూరు గ్రామ ంలో సోమవారం మల్లికార్జున స్వామి బోనాల జాతర వైభవంగా కొన సాగింది. పోలీసుల భారీ బందో బస్తు మధ్య ఆలయ కమిటీ ఆధ్వ ర్యంలో భక్తులు మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పుచప్పుళ్లతో ఒగ్గు కళాకారులు, శివ సత్తుల దేవాలయ ప్రదక్షిణలు, పూజలు నిర్వహించారు. ఎంపీపీ రాణి రామారావు జడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్ ఆలయ కమిటీ సభ్యులు బోనాలతో వచ్చి అమ్మ వారికి మొక్కులు సమర్పించి పూజలు చేశారు. భక్తులు భారీగా తరలి రావడంతో దేవస్థాన ప్రాంతం కిక్కిరిసిపోయింది. యాదవులు జరుపుకునే ప్రత్యేకమైన బోనాల జాతరకు కాటారం, పలిమెల, మహాముత్తారం మండ లాల నుంచి సుమారు 10 వేల మంది భక్తులు తరలి వచ్చి మొక్కులు సమర్పి ంచుకున్నారు. ఈసందర్భంగా బందోబస్తు నిర్వహి ంచిన సీఐ కిరణ్ ఎస్ఐ రాజ్ కుమార్ లను ఆలయ కమిటీ సభ్యులు శాలు వాలతో సత్కరించి సన్మా నించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ ముల్కల లక్ష్మీనారాయణ, సర్ప ంచ్ ఆకుల సమ్మక్క, రాజయ్య, ఎంపీటీసీ చల్ల పద్మ, ఓదెలు పాల్గొన్నారు.



మల్లికార్జున స్వామిని దర్శించుకున్న వీఐపీలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలంలోని బెగులూరు మల్లికార్జున స్వామి బోనాలు జాతరలో సోమవారం విఐపిలు దర్శించుకున్నారు. అత్యంత వైభవంగా జరిగిన బోనాల జాతరలో యాదవులతో పాటు అన్ని కులాలకు సంబంధించిన భక్తులు భారీ ఎత్తున పాల్గొని దేవాలయం చుట్టూ బోనాలు ఎత్తుకొని మహిళలు, ఒగ్గు కళాకారులు గజ్జల లాగును వేసుకొని ముందు నడుస్తూ వెనుక బోనాలు ఎత్తుకొని మహిళలుం ప్రదక్షణలు చేశారు. అనంతరం దేవునికి బోనాలు సమర్పించి దేవాలయంలో దర్శనం చేసుకొని గద్ద వద్ద పట్నాలు, పందిరి పట్నాలు సమర్పించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ రాణిబాయ్, జెడ్పిటిసి గుడాల అరుణ, సర్పంచ్ ఆకుల సమ్మక్క రాజయ్య, సిఐ కిరణ్,ఎస్సై రాజకుమార్ ఎంపిటిసి, పద్మ ఓదేలు, దేవస్థాన చైర్మన్ ములక లక్ష్మీనారాయణ, పాలకవర్గ సభ్యుల, భక్తులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మునినిపల్లి కుమార్ గౌడ్

నవతెలంగాణ-ములుగు

ములుగు మండలంలోని ఇంచర్ల గ్రామానికి చెందిన కొలగాని కుమారస్వామి, అచ్చులూరి రవి లు అనారోగ్యం తో సోమవారం మృతి చెందగా విషయం తెలుసుకున్నా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కుమార్‌గౌడ్ మృతుని కుటుంబాలను పరామర్శించి ఓదార్చి ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. అనంతరం కుమార్‌గౌడ్ దహన సంస్కారాలకు ఆర్థికసాయం అంద చేశారు. అలాగే మాస్కుల అశోక్ దశ దిన కర్మలకు కూడ హాజరై ఆర్థిక సహాయం చేశారు. ఈకార్యక్రమంలో మోర రాజమళి, మాధ శ్రీనివాస్, చింతల మల్లేష్, జీనియాల రఘు బల్ల భిక్షపతి, గర్లపల్లి రాజు, గాజ రాజు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే జీఎస్ఆర్‌ను కలిసిన పూర్వ విద్యార్థులు

నవతెలంగాణ-గణపురం

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఉన్నత పాఠశాల 1980 - 81 పదవ తరగతి బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు తనతోటి విద్యార్థి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వారు పుష్పగుచ్ఛం అందజేసి శాలు వాలతో సన్మానించి భూపాలపల్లి ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల స్థాయి లోని తీపి గుర్తులను నెమరువేసుకొన్నారు.అనంతరం వారి తోటి సహచరుడు అయిన పులాల సాంబయ్య కుమారుడు ఓం ప్రకాష్-నిఖిత నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో అనకాపల్లి ఆర్టీఓ తాళ్లపల్లి, రాజన్న గౌడ్, మారగాని.సదానందం గౌడ్, పిడి. ల్యాదల్లారమేష్‌గౌడ్, ఎం సమ్మయ్య, లైన్ మెన్ వి.రవి, ఏఎస్ఐ సురేందర్‌రెడ్డి, ఎల్.రాజ మౌళి, పిఎస్ హెచ్‌ఎం ఎం.సదయ్య, వ్యాపారవేత్త రంగు జగదీశ్వర్, మార్క సదయ్య, టి.సదానందం, వెంకన్న,డి.రవీందర్, పి.సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



సింగరేణిలో రాజకీయ జోక్యం అణచివేతకు ఏఐటీయూసీ గెలవాలి



ఏఐటీయూసీ నాయకులు రాజ్ కుమార్, రమేశ

నవతెలంగాణ-కోల్ బెల్ట్:

సింగరేణిలో రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగి పోయిన నేపథ్యంలో దాన్ని అణిచివేయాలంటే ప్రస్తు తం జరుగుతున్న గుర్తింపు సంఘం ఎన్నికలలో సింగ రేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) గెలవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్‌లు అన్నారు. సోమవారం భూపాలపల్లి ఏరియాలోని కేఎఎల్‌పీ ఫిట్ సెక్రటరీ శంకర్ ఆధ్వర్యంలో జరిగిన గేట్ మీటింగ్‌కు రాజ్‌కుమార్, కెటికె 6 ఇంక్లైన్ గనిలో పిట్ సెక్రటరీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన గేట్ మీటింగ్‌కు రమేశ్ వేరువేరుగా హాజరై మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సొంతింటి కల నెరవేరాలని, నూతన గనులు రావాలన్నా అనునిత్యం కార్మిక పక్షాన పోరాడే ఎఐటీ యూసీ గెలవాలన్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మిక హక్కులను గతంలో సాధించిన చరిత్ర ఎఐటీ యూసీకి ఉందనిచ ఈనెల 27న జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ చుక్క గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కార్మికులకు వారు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి ఎం.విజేందర్, వైస్ ప్రెసిడెంట్ మాతంగి రాంచందర్, బ్రాంచ్ నాయకులు పూరెళ్ళ శ్రీనివాస్, గౌరవ సలహాదారు ఎస్.శ్రీనివాస్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు బండి శ్రీనివాస్, శ్రీకాంత్, ఓసి-3 పిట్ సెక్రటరీ కష్టారెడ్డి, మైన్స్ కమిటీ సభ్యులు పి.కృష్ణ, ఎండీ.రఫీ, దేవయ్య,సేఫ్టీ కమిటీ సభ్యులు డి.మల్లేష్, ఎస్.శ్రీనివాస్, జె.శంకర్, ముసలయ్య, మోయినోద్దీన్, ఎం.శ్రీనివాస్, ఎం.లింగయ్య, శృతి,రాము, కృష్ణమూర్తి, దండు రవి బ్రాంచ్ మెంబర్ చంద్రమౌళి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణమూర్తి, వర్క్ మెన్ ఇన్స్‌పెక్టర్ రాజన్న, మైనింగ్ స్టాఫ్ ఇన్‌ఛార్జ్ లక్ష్మణమూర్తి, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు గణేష్, కృష్ణ, రాంబాబు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్‌టీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖామంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్కని ఎస్‌టీయూ ములుగు జిల్లా శాఖ పక్షాన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శిరుప సతీష్‌కుమార్, ఏళ్ల మధుసూదన్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం, కేజీబీవీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.



అదేవిధంగా రాష్ట్రంలోని కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఈనెల వేతనాలు ఇప్పటివరకు జమ కానందున ఇట్టి విషయమై మంత్రికి దృష్టికి తీసుకువెళ్లగా మంత్రి స్వయంగా రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి తో ఫోన్‌లో మాట్లాడి విషయం తెలుపగా రెండు రోజులలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు జమ అవుతాయని తెలిపారు. ఈసందర్భంగా మంత్రికి ఎస్‌టీయూ ములుగు జిల్లా శాఖ పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్‌టీయూ జిల్లా కార్యవర్గ సభ్యులు మంకిడి రవి తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు మంత్రి సీతక్క ఓదార్పు.. ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-ఏటూరునాగారంఐటిడిఏ

కొద్దిరోజుల క్రితం వేములవాడ వెళుతూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు మంత్రి సీతక్క ఓదార్పునిచ్చారు. మండల కేంద్రంలో సోమవారం పర్యటనలో భాగంగా మృతుల కుటుంబాల ఇంటికి వెళ్లారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మంతెన శంకర్, మంతెన భరత్, మంతెన కాంతయ్య, మంతెన రేణుక, మంతెన రాధిక, చందనల మృతి విషయం తెలుసుకొని విచారం వ్యక్తం చేశారు. ఖర్చుల నిమిత్తం మృతుల కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రూ.5వేలు చొప్పున ఆర్థిక సాయం అందించారు. పార్టీ తరపున మీకుటుంబాన్ని ఆదుకుంటామని సీతక్క హామీ ఇచ్చారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ ప్రయాణాలు చేసేటప్పుడు పలు సూచనలు పాటించాలని, వేగం కంటే ప్రాణం విలువ చాలా ముఖ్యమైనదని తెలిపారు. ముఖ్యంగా కుటుంబాలతో ప్రయాణం చేసే సమయంలో పలు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈరోజు రెండు కుటుంబాలు చల్లా చెదురు కావడం బాధాకరమన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



తాడ్వాయి ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడు రమేష్‌ను సన్మానించిన మంత్రి సీతక్క

నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం నూతనంగా ఎన్నికైన తాడ్వాయి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కోటే రమేష్ ను సోమవారం మేడారంలోని ఐటిడిఏ గెస్ట్‌హౌస్ లో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖామంత్రి డాక్టర్ సీతక్క శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కోటే రమేష్, మండల జర్నలిస్టుల సమస్యలను మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లారు. సాధరంగా సమస్యలు విని సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట జర్నలిస్టు మిత్రులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.



నవతెలంగాణ
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
మంగళవారం | డిసెంబర్ 26, 2023 | www.navatelangana.com

ఆదర్శ పాఠశాలలో.. వైభవంగా అయ్యప్ప పడిపూజ మహోత్సవం

నవతెలంగాణ-కాటారం:



కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఆదివారం రాత్రి నిర్వహించిన మహా పడిపూజ మహోత్సవం వైభవోపేతంగా జరిగింది. పీచర రామకృష్ణ రావు 25వ పడి, జనగామ కార్తీక్ రావు 6వ పడిల ఆధ్వర్యంలో చక్రవర్తుల పురుషోత్తమాచార్యులు గురుస్వామిచే పడిపూజ కనుల పండువగ సాగింది. ఈసందర్భంగా ప్రత్యేకంగా పూలతో మెట్లను అలంకరించి, అయ్యప్ప స్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. భక్తుల అయ్యప్ప నామస్మరణతో ప్రాంగణమంతా మారుమోగింది. కాలు బంధం, భక్తాంజనేయ భజన మండలి ఆధ్వర్యంలో అయ్యప్ప భజనాలతో హోరెత్తింది.

ఈకార్యక్రమంలో పూజారులు నాగరాజుశర్మ, భానుప్రసాద్ శర్మ, గురుస్వాములు బచ్చు అశోక్, చీమల రాజు, ప్రభాకర్‌రెడ్డి, వెంకన్న, జక్కు మొగిలి, పసుల రామచంద్రం, వెంకటేశ్ గౌడ్, సత్యనారాయణ, సంతోష్, శ్రీనివాస్, సంపత్ రావు, అశోక్, దీక్షపరులు, భక్తులు, మహిళ భక్తులు పాల్గొన్నారు.



రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో.. క్రిస్మస్ దుస్తుల పంపిణీ

నవతెలంగాణ-ములుగు

జిల్లాలోని ములుగు చింతకుంట గ్రామంలో సోమవారం వరంగల్ ఎంపీ అస్పిరెంట్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పేద ప్రజలకి రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ మారుమూల గ్రామమైనటువంటి చింతకుంటలో కనీసం బస్సు సౌకర్యం కూడా లేకుండా ప్రజలు అక్కడ జీవనం కొనసాగిస్తున్నారని ఇక్కడి ప్రజలకి ఎవరికి ఏ సమస్యలు ఉన్నా తమ వంతు సహాయం ఉంటుందని, తొందరలోనే ఇక్కడ హెల్త్ క్యాంప్ నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తానన్నారు.రామకృష్ణ తండ్రి పెరుమాండ్ల భాస్కర్ సీనియర్ పాస్టర్ చేత డాక్టర్ రామకృష్ణ సహాయంతో ఉచితంగా ఒక చర్చిని నిర్మించి అక్కడ ప్రజలు బయటికి వెళ్లకుండా వారు కట్టించిన చర్చిలోనే ప్రార్థనలు చేసుకునేలా అవకాశం కల్పించారు. ప్రతి సంవత్సరం రామకృష్ణ చారి ట్రబుల్ ట్రస్ట్ ద్వారా ఆగ్రామంలో నివసిస్తున్న ప్రజలకి దుస్తులు అన్నిరకాలుగా సహాయం చేశారు. ఈకార్యక్రమంలో రామకృష్ణ తల్లిదండ్రులతో పాటు ట్రస్ట్‌కు సంబంధించిన వారు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మల్లూరు క్షేత్రంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-మంగపేట



మండలంలోని మల్లూరు హేమాచలంపై వ్యక్తి ఎఔతి చెందిన సంఘటన సోమవారం వెలుగు చూసింది. ఎస్సై గోదారి రవికుమార్ తెలిపిన వివరాల మేరకు సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని శనిగకుంట గ్రామానికి చెందిన ఆక శ్రీనివాస్ ఆదివారం నరసింహస్వామి దర్శనానికి మల్లూరు క్షేత్రానికి వచ్చి మత్యువాత పడ్డట్లు తెలిపాడు. ఎఔతుని భార్య ఆదిలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు.

బీఎంఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



నవతెలంగాణ-కోల్ బెల్ట్

సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్)కు నాయకులు, కార్యకర్తలే బలం, బలగమని భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు అప్పాని శ్రీనివాస్ అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఎంఎస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఎంఎస్ లో క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన కార్యకర్తలు ఉంటారని, వారి అండదండలు, ఆర్థిక సాయంతోనే సంఘాన్ని , ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల నిర్వహణని కొనసాగిస్తున్నామని చెప్పారు. బీఎంఎస్ కార్మిక సంఘానికి ఎటువంటి రాజకీయ అండదండలు లేవని, ఇది బిజెపి అనుబంధ కార్మిక సంఘం కాదని, సంఘంలో రాజకీయ జోక్యం ఉండదని వివరించారు. రేపు జరగబోయే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలలో బీఎంఎస్ కాగడ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో నాయకులు ఓరం లక్ష్మణ్, మొగిలి, మల్లేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

కర్మేలు ప్రార్ధన మందిరం క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి సీతక్క





రగ్గులు పంపిణీ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని ప్రముఖ క్రైస్తవ ప్రార్థన మందిరం అయిన కర్మేలు ప్రార్ధన మందిరంలో సోమవారం పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి శిశు సంక్షేమ శాఖా మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) పాల్గొన్నారు. మండల కేంద్రంలోని కర్మేలు ప్రార్థన మందిరం పాస్టర్ ప్రేమరాజ్ మంత్రి సీతక్కకు దైవ ప్రవచనములు వినిపించారు. ఆశీర్వాదానంతరం ప్రేమ రాజు దంపతులు, కుటుంబ సభ్యులు మంత్రి సీతక్కను సన్మానించారు. అనంతరం క్రైస్తవ సోదరులను ఉద్దేశించి మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రభువు సూచించిన విధంగా అందరము సన్మార్గంలో పయనించాలన్నారు. ఇతరులకు చెడు చేయకుండా అహింసా పద్ధతిలో నడుచుకోవాలని సూచించారు. దేవుడి సత్య వాక్కును ప్రేమతో స్వీకరించి పద్ధతిగా మసులుకోవాలన్నారు. అనంతరం క్రైస్తవ సోదరులకు మంత్రి సీతక్క చలిని తట్టుకునే రగ్గులు పంపిణీ చేశారు.

సమస్యలు పరిష్కరిస్తా.. అభివృద్ధిచేస్తా: మంత్రి సీతక్క

మండల ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

నవతెలంగాణ-మంగపేట:





గత ప్రభుత్వ పాలనలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించడంతో పాటు మండలాన్ని సస్య శ్యామలంగా అభివృద్ధి చేస్తానని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖా మంత్రి ధనసరి సీతక్క అన్నారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి మంత్రిగా పదవీ భాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారి మండలానికి వచ్చిన సీతక్క సోమవారం కమలాపురం గ్రామంలో పర్యటించారు. మొదట కమలాపురం ఆంజనేయస్వామిని దర్శించుకున్న సీతక్క అక్కడి నుండి అపోస్తూల చర్చికు వెళ్లి క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి మండల ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపింది. అనంతరం అక్కడి నుండి అంబేద్కర్ సెంటర్‌కు చేరుకుని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసింది. తరువాత ఈనెల 17న తమిళనాడు వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించిన అయ్యప్ప స్వాములు సుబ్బయ్య నాయుడు, సాంబయ్య, రాము, వెంకట్రాజుల కుటుంబాలను ఓదార్చి పరామర్శించారు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. అనంతరం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. మంగపేట మండలంలో ఏళ్లుగా కొనసాగుతున్న సమస్యలపై దృష్టి సారించామని క్రమంగా ఒక్కో సమస్యను పరిష్కరించి అభివృద్ధిలో నిలువుతానని తెలిపింది. కార్మికుల జీవితాల్లో వెలుగు నిపడంతో పాటు ఈప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి చూపేందుకు మూతపడ్డ బిల్ట్ కర్మగారంను తెరిపించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు సీతక్క వెల్లడించింది. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పైడాకుల అశోక్, మైల జయరాంరెడ్డి, ఆక రాధ కృష్ణ, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, అయ్యోరి యానయ్య, ముత్తినేని ఆదినారాయణ, చాద మల్లయ్య, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, కొమరగిరి సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

విషపు క్రీడలు.. ఆన్ లైన్ గేమ్స్ లో చిక్కుకున్న యువత..



అప్పుల పాలవుతున్న పరిస్థితి

అవగాహన లేకనే అంటున్న విశ్లేషకులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఆన్ లైన్ గేమ్స్ తో ఎంతోమంది జీవితాలు నాశనం అవుతున్నాయి. సామాన్య, మధ్యతరగతి, ధనిక వర్గాలకు చెందిన యువతతో పాటు మధ్య వయస్సు కలిగిన వారు కూడా ఆన్‌లైన్ ఉచ్చులో పడుతున్నారు. కష్టపడకుండా డబ్బులు సంపాధించాలనే ఆలోచనతో ఆన్‌లైన్ క్రీడల్లో పాల్గొంటున్నారు. తక్కువ డబ్బులు పెట్టి ఎక్కువ పొందాలనే ఆశతో ఆన్ లైన్ జూదం వైపు మరలుతూ చివరకు అప్పులపాలై క్షణికావేశంలో బలవన్మరణానికి పాల్పడుతున్న పరిస్థితి. దీంతో

ఆకుటుంబాలు కన్నీటి సముద్రంలో మునుగుతున్నాయి. నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ స్మార్ట్ ఫోన్లు వినిపిస్తున్నారు. ఈఫోన్ల కారణంగానే పిల్లలు ఆరోగ్యపరంగా ఇబ్బందులు పడుతుంటే, యువకులు ఆపై పడినవారు పెడదారి పడుతున్నారు. ఆన్ లైన్ బెట్టింగులకు పాల్పడుతూ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. అన్ లైన్ లో అనేక క్రీడలకు సంబంధించిన బెట్టింగులకు పాల్పడటం, రుణాలు తీసుకోవడం, ఆఫర్ల పేరుతో మోసపోతూ దిక్కుతోచని స్థితికి చేరుకుంటున్నారు. ఇందులో ప్రధానంగా ఆన్ లైన్ బెట్టింగ్, రమ్మీ లూడో, క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్‌తోపాటు అనేక ఆన్ లైన్ గేమ్స్ ఆడి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. కొంతమంది తెలుసుకొని వీటికి దూరమవుతుంటే చాలామంది తమ ఆస్తులను విక్రయించుకునే పరస్పర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. తల్లిదండ్రులకు తెలియకుండా వాహనాలు, బంగారు అభరణాలు కూడా పెట్టి జూదం ఆడుతున్నారు. మండల కేంద్రమైన తాడిచెర్లలో ఇటీవల ఓ కిరాణ వ్యాపారితోపాటు పలువురు ఆన్ లైన్ గేమ్ అడి రూ. లక్షల్లో పోగొట్టుకొన్నట్టుగా తెలిసింది. ఇలా ఎంతో మంది యువత మోసపోతున్నారు.

అవగాహన లేక అవస్థలు..

పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువత నిత్యం స్మార్ట్ ఫోన్ తో గడిపేస్తున్నారు. ఈక్రమంలో ఆన్ లైన్ గేమ్స్ బారిన పడుతున్నారు. ఫలితంగా ఆయా కుటుంబాలు రోడ్డున పడుతున్న పరిస్థితి ఏర్పడుతుంది. కాగా యువత అవగాహన లేకపోవడంతోనే ఆన్‌లైన్ గేమ్స్ ఆడి ప్రాణాలు పైకి తెచ్చుకుంటున్నారని విశ్లేషకుల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆన్‌లైన్ గేమ్స్‌పై యువతకు అవగాహన కల్పించి ఆయా కుటుంబాలను శోక సముద్రం నుంచి రక్షించాలని పలువురు కోరుతున్నారు.

దత్త జయంతిని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం యొక్క అనుబంధ దేవాలయం శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయంలో దత్త జయంతి సందర్భంగా 26.12.2023 మంగళ వారం ఉదయం 10 గంటలకు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు కార్యనిర్వాహణాధికారి, ఆలయన చైర్మన్ , ధర్మకర్తలు సోమవారం తెలిపారు. పౌర్ణమి సందర్భంగా ప్రతి నెలా నిర్వహించే గోదావరి నది హారతి కార్యక్రమం సాయంత్రం 5 గంటలకు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.